జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 09 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 144 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

**పూర్తి అధ్యయనం తరువాత ప్రవేశపెట్టే యోచన**

న్యూఢిల్లీ,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం–1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమైన కేంద్రం ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే, ఈ

మిగతా1 2లో..

## మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

**సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్**

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి

మిగతా 2లో..

# పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

**ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించినట్లు ప్రకటన**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): ట్రంప్ సుంకాల బెదిరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు– తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు– ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్–రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక,



మిగతా 12 లో..

## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

**స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు– తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం

మిగతా 12 లో..

# సీబీఐకి అప్పగించండి

## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కేసీఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్, రాధాకిషలకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సీబీఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



**ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను.**

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని

మిగతా 2 లో..

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఈసీ ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



బెంగళూరు,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ

మిగతా 2 లో..

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

- బండి సంజయ్‌కు కేటీఆర్ హెచ్చరిక
- కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

హైదరాబాద్,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో

మిగతా 12 లో..





# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బీఆర్‌ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి



హనుమకొండ, ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమీషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి

మిగతా 2 లో..

## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

- చమురు కంపనీలకుకు 30వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025–26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు– పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ

మిగతా 12 లో..

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

**సీఎస్‌ను కోరిన హరీష్ రావు**

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్

మిగతా 12 లో..

## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

**తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు**

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): 'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం

మిగతా 12 లో..

# 10న బీజేపీలోకి గువ్వల బాలరాజు

- ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా



అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## పిడుగుపాటుకు ఎత్తిపోతల పైపులైన్ దిమ్మెలు నేలమట్టం

నాగర్‌కర్నూల్,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండల పరిధిలోని మెరుపులు ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పడింది. పిడుగుపాటుకు ఎంగంపల్లి తండా గ్రామ సమీపంలో కృష్ణానది తీరాన నిర్మించిన ఎత్తిపోతల పథకం పైపులైన్ దిమ్మెలు నేలమట్టం అయ్యాయి. ఈ మినీ ఎత్తిపోతల పథకాన్ని 1994లో నిర్మించారు. దీని ద్వారా ఎంగంపల్లి తండా మల్లేశ్వరం మంచాలకట్ట కొన్ని గ్రామాలకు దాదాపుగా 650 ఎకరాలకు సాగునీరు సరఫరా

మిగతా 12 లో..

## భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

- అప్రమత్తంగా ఉండాలి సీఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- ఆవరిస్తున్న క్యుములో నింబస్
- భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# సీబీఐకి అప్పగించండి

మొదటిపేజీ తరువాయి..

సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు-ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్



కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

## ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

మొదటిపేజీ తరువాయి..

బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు- సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభ లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ-కి పంపించారు. ఈ కమిటీ- దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. మొత్తం 4500 పేజీలతో కూడిన ఈ నివేదికలో ముసాయిదా బిల్లుకు 285 ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం.. దానికి అనుగుణంగా కొత్త బిల్లును రూపొందించేందుకు సిద్ధమైంది. ఈ అప్‌డేటెడ్ బిల్లును ఆగస్టు 11న లోక్‌సభ ముందుకు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించినట్లు- సమాచారం. నూతన ఆదాయపు పన్ను బిల్లుకు సెలెక్ట్ కమిటీ- కొన్ని ప్రధాన సూచనలు చేసింది. ముఖ్యంగా ఇంటిపై ఆదాయం పొందుతున్న వారికి ఉపశమనం కలిగేలా కొన్ని ప్రతిపాదనలు సూచించినట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం గృహ రుణ వడ్డీతో పన్ను మినహాయింపు ప్రయోజనాలు కేవలం సొంతింట్లో ఉంటున్న వారికి మాత్రమే వర్తిస్తున్నాయి. అలా కాకుండా సొంతింటిని అద్దెకు ఇచ్చిన సందర్భాల్లోనూ వడ్డీతో పన్ను మినహాయింపు కల్పించాలని కమిటీ- సూచించినట్లు- సమాచారం. ఇక, టీడీఎస్, టీసీఎస్ రీఫండ్లను కూడా సరళతరం చేయాలని కమిటీ- ప్రతిపాదనలు చేసింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.

## మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.




# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం



మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

**పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు**
**అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు.



ఎస్‌ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్‌ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్‌ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## మహిళలకు సీఎం రేవంత్ రాఖీ శుభాకాంక్షలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు- మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీ-న్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజా పాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే



కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

### ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

హైదరాబాద్,ఆగస్ట్8(ప్రజాజ్యోతి): కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది..

దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్ట పోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

## ఘనంగా జరుపుకున్న "పండగ సాయన్న" ముదిరాజ్ జయంతి వేడుక



**మంచిర్యాల, 8, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణం బైపాస్ రోడ్ లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీసీ బిడ్డ, పోరాటయోధుడు, రజాకర్ల నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సింహ స్వప్నం, తెలంగాణ ముద్దుబిడ్డ పండగ సాయన్న జయంతి వేడుకలను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బలహీన వర్గాలకు అండగా నిలిచిన బహుజన వీరుడు పండగ సాయన్న అని అన్నారు. బహుజన స్వరాజ్యాన్ని స్థాపించాలనే సంకల్పంతో ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎన్నో అనేక నిర్బంధాలను ఎదుర్కొని అణగారిన బీసీ వర్గాల విముక్తి పోరాటానికై తుది శ్వాస వరకు పోరు సలపారని అన్నారు. తనను నేడు స్మరించుకోవడం బీసీలుగా గర్విస్తున్నామని సాయన్న చైతన్య స్ఫూర్తిగా తీసుకొని నేటి బీసీలు రాజ్యాధికార దిశగా పోరాటం చేయాలని పిలుపునిస్తూ, సాయన్న జయంతిని, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని కోరారు. అలాగే ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, హైదరాబాదులోని ట్యాంక్ బండు పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు . ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం. ఇలాంటి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం అంటే బీసీల్లో చైతన్యం నింపుకోవడమే అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు తులా మధుసూదన్, శాఖ పూరి భీమ్సేన్, గజ్జెల్లి వెంకటయ్య, చంద్రగిరి చంద్రమౌళి, అశోక వేముల, అంకం సతీష్, ఆరెందుల రాజేశం, కీర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ క్లరికల్ సమస్యలను పరిష్కరించాలి

- ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్‌లకు గుర్తింపు సంఘం ఎఐటియుసి
- వినతి పత్రం



**మంచిర్యాల, 8, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ పరిధిలో ఉన్న క్లరికల్ సమస్యలపై గుర్తింపు సంఘం ఎఐటియుసి తరఫున నాయకులు శుక్రవారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ లకు సమస్యల సాధన కోసం వినతి పత్రం సమర్పించారు. ప్రధాన డిమాండ్లు అయిన వే బ్రిడ్జ్, రైల్వే కరస్పాండెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్న క్లర్కులకు, అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో ఇచ్చినట్లుగా ఇన్సెంటివ్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా క్లరికల్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రాజెక్ట్ ఆఫీసు పరిధిలో పార్కింగ్ షెడ్డు నిర్మించాలని, ఓపెన్ కాస్ట్ గనిలో అంకితభావంతో పనిచేస్తున్న క్లరికల్ ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి, రాబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలతో సన్మానించాలని, క్లరికల్ సిబ్బంది సౌకర్యవంతంగా పనిచేసేందుకు అవసరమైన ఫర్నిచర్ సౌకర్యం కల్పించాలని, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో పనికి తగినన్ని కంప్యూటర్లు, ప్రింటర్లు ఏర్పాటు చేయాలని, ఈ డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, ఎస్ఆర్పిఓసిపి క్లరికల్ పిట్ ఇన్చార్జి కట్ల రమేష్,అలాగే క్లరికల్ సిబ్బంది బానేష్, సునీల్, శివ శంకర్, సంజయ్, జయబాబు, సత్యనారాయణ రెడ్డి, సత్యనారా యణ లు పాల్గొని విజయవంతం చేశారు.


## 42% రిజర్వేషన్లు నిజమైన బీసీలకు మాత్రమే వర్తింపజేయాలి



**జన్నారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు నిజమైన బీసీలకు మాత్రమే వర్తింపజేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోడూరి చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు, కానీ ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కలిపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 42% బీసీ రిజర్వేషన్లలో నుండి 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తొలగించినట్లయితే బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు బీసీ రిజర్వేషన్ల కోసం తాము బాధ్యత తీసుకుంటానానడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కావున స్థానిక ఎన్నికలు నిర్వహించేలోపు బీసీ రాష్ట్ర నాయకులు బిజెపి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను కలిసి బీసీలకు త్యాగం న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. రిజర్వేషన్ల సాధనకు సరైన నిర్ణయం తీసుకొని కార్యాచరణ రూపొందించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తరపున రాష్ట్ర నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ మాల భాస్కర్ గౌడ్, కదార్ల నరసయ్య, పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యదర్శి దాసరి శ్రీనివాస్, శ్రీరాముల సాంబయ్య, కనికె నరసయ్య నీలోజు లక్ష్మణ్, శ్రీరాముల అజయ్, మామిడి విజయ్, నంద గోపాల్, కట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణంలో రెండు రోజులపాటు మంచినీటి సరఫరా ఉండదు

- మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ కే సంపత్ కుమార్




**మంచిర్యాల, 8, ఆగస్టు, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరపాలక సంస్థకు మంచినీళ్లు సరఫరా చేసే ఎల్లంపల్లి పంప్ హౌస్ వద్ద అమృత్ స్కీముతో కొత్తగా వేసిన పైపులైను కలుపుతున్న సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఈనెల 10 అనగా ఆదివారం రోజు సాయంత్రం పూట, అలాగే ఈ నెల 11 అనగా సోమవారం ఉదయం పూ మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కావున మంచిర్యాల పట్టణ ప్రజలు సహకరించాలని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు అన్నదమ్ములకు- అక్కాచెల్లెళ్లకు చాలా ప్రాముఖ్యమైన రాఖీ పండుగ

**ఈ 2025లో 95 ఏళ్ల తర్వాత అద్భుత సమయంలో వచ్చిన రాఖీ పండుగ ఇది**



**మంచిర్యాల, 8, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ఈ ఏడాది అనగా 9, ఆగస్టు, 2025లో వచ్చిన రాఖీ పండుగ లేదా రక్షాబంధన్‌కు ప్రత్యకత ఉన్నది. 95 ఏళ్ల తర్వాత ఇదే 9, ఆగస్టున అద్భుత సమయంలో ఈసారి రక్షాబంధన్ వచ్చింది. రాఖీ పండుగ లేదా రక్షాబంధన్ పేరు ఏదైనా పండుగ మాత్రం అన్నదమ్ములకు, అక్కాచెల్లెళ్లకు చాలా ప్రాముఖ్యమైన పండుగని చెప్పవచ్చు. నేడు సోదరీమణులు సోదరుల చేతికి రాఖీ కట్టి వారిని మంచిని కోరుకుంటారు. అలాగే అన్నదమ్ములు కూడా సోదరీమణుల మంచిని కోరుకోవడం విశేషంగా చెప్పవచ్చు. ఈ ఏడాది అనగా నేడు 9వ తేదీన వచ్చినందుకు జ్యోతిష్య శాస్త్ర ప్రకారము ఈ ఏడాది రాఖీ పండుగకు గొప్ప విశిష్టత ఉందని పండితులు చెబుతున్నారు. 95 ఏళ్ల తర్వాత మళ్లీ ఆగస్టు 9న అంటే 1930 సంవత్సరంలో ఉన్న గ్రహాల సంచారం పునరావృతం అయిందని పండితులు తెలిపారు. పండితులు తెలిపిన వివరాల ప్రకారం ఒకసారి రాఖీ పండుగ ముహూర్తాన్ని గమనిస్తే, ఆగస్టు 8 మధ్యాహ్నము 2:12 నిమిషాలకు పూర్ణిమ తిథి ప్రారంభమవుతుందని ఆగస్టు 9 మధ్యాహ్నము 1:21 నిమిషాలకు పూర్ణిమ తిథి ముగింపని, రాఖీ కట్టడానికి శుభముహూర్తం శనివారం ఉదయం 5:47 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1:24 నిమిషాల వరకు ముహూర్తంగా జ్యోతిష్య పండితులు వివరించారు. ఈసారి వచ్చిన రాఖీ పండుగ రోజున శ్రావణమాసం, పౌర్ణమి గడియల్లో సౌభాగ్య యోగం, శోభనయోగం, సర్వార్ధ సిద్ధి యోగాలు ఉన్నాయని వాటి తోపాటు శ్రవణా నక్షత్రం కలిసి రావడం అద్భుతమన్నారు . గతంలో 95 ఏళ్ల క్రితం అంటే 1930 లో ఇలా మూడు యోగాలు కలిసి వచ్చాయని పండితులు చెప్పడం జరిగింది. ఈ రాఖీ పండుగ రోజు ఏర్పడే యోగాలు సౌభాగ్య యోగం, కొత్త పనులు ప్రారంభించేందుకు చాలా అనుకూలమని,, జీవితంలో సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అదృష్టం కలుగుతాయని నమ్ముతారు. శోభనయోగం అనగా అందరి ఇంట్లో ఆనందం, శ్రేయస్సు, ఆనందంగా ఉండడమే కాకుండా యోగం వల్ల సోదర సోదరీమణుల మధ్య బంధం మరింత బలపడుతుందని, ఇక సర్వార్ధ సిద్ధియోగం అంటే ఈనెల ఆగస్టు 10 న ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల లోపు చేసే ప్రతి శుభకార్యం విజయానికి దారితీస్తుందని, కొత్త పనులు మొదలు పెట్టేందుకు ఇదే మంచి సమయమని పండితులు సూచించారు. ఇలా ఈ మూడు యోగాలు కలిసినప్పుడు కొన్ని ప్రత్యేక ఆచారాలను కూడా పాటించాలన్నారు . సూర్యోదయానికి ముందే పవిత్ర నదుల్లో స్నానం చేయాలని, అలా అవకాశం లేకపోతే బోర్ లేదా బావి దగ్గర కానీ, కుళాయిల దగ్గర కానీ గంగా జలాన్ని కలిపిన నీటితో స్నానం చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయని, గంగేచ యమునే చైవ, గోదావరి సరస్వతి.. నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు అనే మంత్రాన్ని పఠించాలన్నారు. రాఖీ పౌర్ణమి రోజు సోదరీమణులు శుభ సమయంలో తమ సోదరుని మణికట్టుకు రాఖీ కట్టాలని, సోదరులకు సోదరీమణులకు దుస్తులు ఆభరణాలు బహుమతులు ఇచ్చి గౌరవిం చాలని అన్నారు.

**పురాణంలో కొన్ని కథల ప్రకారం** ......ఇది ఇలా ఉంటే రాఖీ పండుగకు సంబంధించి పురాణంలో కొన్ని కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఒక కథ ప్రకారం మహాభారత యుద్ధంలో జరిగిన ఒక సంఘటన నుంచి రాఖీ పండుగ పుట్టిందని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ తర్వాత దేవుళ్ళు కూడా రక్షబంధన్ జరుపుకున్నారని వాటిలో కొన్నింటి గురించి తెలుసు కుందాం. భారతంలో శ్రీకృష్ణుడు శిశుపాలుడిని వధించాల్సిన సమయంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తాడు, ఆ సమయంలో శ్రీ కృష్ణుడి చేతికి గాయం అవుతుంది. ఆ గాయాన్ని చూసిన వెంటనే పంచపాండవుల భార్య ద్రౌపది తన చీర కొంగులు తెంచి శ్రీకృష్ణుడు వేలికి రక్షగా చుడుతుంది. అప్పుడు కృష్ణుడు నీకు ఎలాంటి ప్రమాదం వచ్చినా, ఎటువంటి సమయంలోనైనా నన్ను తలుచుకుంటే కాపాడుతానని ద్రౌపది కి అభయమిస్తాడు. ఆ తర్వాత దుర్యోధనుడి సోదరుడు దుస్సాశనుడు నిండు సభలో ద్రౌపది చీరను లాగి అవమానించిన సందర్భంలో ద్రౌపదికి శ్రీకృష్ణుడు చీరలు అందించి ఆదుకున్నాడు. అలా ద్రౌపది గౌరవ,మర్యాదలను కాపాడినందుకు రాఖీ కారణమైందని ఈ సంఘటన రక్షాబంధనానికి నాందిగా నిలిచిందని కూడా పురాణం కథల్లో ఈ కథ ప్రచారంలో ఉంది. ఇలా ఈ కథ ఒక్కటే కాదు ఇంకా ఎన్నో కథలు పురాణాల్లో రాఖీ పండుగ గురించి ప్రచారంలో ఉన్నాయి.

## మంచిర్యాల డిపో నుంచి రాఖీ పండుగకు ప్రత్యేక బస్సులు...

- ఆర్టీసీ బస్సులలో ప్రయాణమే సురక్షిత ప్రయాణం..
- మహిళలకు అన్ని రకాల భద్రత చర్యలు
- మంచిర్యాల డిపో మేనేజర్ టి.శ్రీనివాస్







**మంచిర్యాల, 8, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల బస్టాండ్ నుంచి ప్రతి రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతాలకే కాకుండా హైదరాబాద్,ఖమ్మం, బెంగలూరు తదితర ప్రాంతాలకు రోజు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. వరలక్ష్మీ వ్రతం, రాఖీ పండుగలు, వరుస సెలవుల నేపథ్యంలో మంచిర్యాల బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో మంచిర్యాల బస్టాండు సందడిగానే కాకుండా మరింత రద్దీగా మారింది. దాంతో శుక్ర, ,ఆది, సోమవారం రోజులు అనగా మూడు రోజులపాటు మంచిర్యాల బస్టాండ్ నుంచి త్యేక బస్సులను నడిపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. నేడు రాఖీ పండుగ కావడంతో సోదరులకు రాఖీ కట్టేందుకు సోదరీమణులు తమ పుట్టింటికి లేదా, తమ సోదరులు ఉండే ప్రాంతాలకు వెళ్లడానికి మహిళలు సిద్ధమయ్యారు. ఎలాగూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కావడంతో ప్రత్యేక బస్సులతో పాటు ఇతర బస్సులు కూడా కిక్కిరిసిపోయి రాకపోకలు సాగించనున్నాయి. బస్సులు అధిక శాతం మహిళలతోనే బస్సులు నిండిపోతున్నాయి. అలాగే వరుస సెలవులు రావడంతో తమ కుటుంబాలతో ఉద్యోగులు , అదేవిధంగా విద్యార్థులు కూడా తమ సొంత ఊర్లకు ఇతర ప్రాంతాలకు ప్రయాణమయ్యారు. దాంతో ప్రయాణికుల పెరిగిన రద్దీ దృష్ట్యా మంచిర్యాల ఆర్టీసీ డిపో నుంచి స్పెషల్ బస్సులను ఈ మూడు రోజులపాటు నడుపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. అలాగే వరుస సెలవుల దృష్ట్యాహైదరాబాదు నుంచి కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బస్సు డిపోల నుంచి దాదాపు 48 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మంచిర్యాల, ఆసిఫాబాద్, బైంసా ,నిర్మల్, ఆదిలాబాద్ డిపో ల నుంచి హైదరాబాద్ కు తిరిగి అక్కడి నుంఛి ఉమ్మడి జిల్లాలోని డిపోలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు . ఒకవేళ రద్దీ ఎక్కువ ఉంటే మరిన్ని బస్సులను కూడా ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇక మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటం తో డిపో మేనేజర్ టి శ్రీనివాస్ స్వయంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే డిపో డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, కంట్రోలర్లు, ఇతర సిబ్బంది కూడా ప్రయాణీకులకు అసౌకర్యం కలుగకుండా పూర్తి పని పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు.

**- ఆర్టీసీ బస్సులో ప్రయాణమే సురక్షిత ప్రయాణం..**

**- మంచిర్యాల డిపో మేనేజర్ టి. శ్రీనివాస్....**

వరుస పండుగలు సెలవులు ముఖ్యంగా రాఖీ పౌర్ణమి పండుగను దృష్టిలో పెట్టుకొని మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ నుంఛి ఇతర బస్సులతోపాటు 8 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ టి శ్రీనివాస్ "ప్రజజ్యోతి "కి తెలిపారు. పల్లె వెలుగుతో పాటు ఇతర ఎక్స్ప్రెస్ బస్సులు అన్నీ కలిపి ఈ డిపోలో 144 బస్సులు ఉన్నాయని, ప్రతిరోజు తమ డిపో నుంచి బస్సులు దాదాపు 60 వేల కిలోమీటర్లు తిరుగుతాయని, ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినందున మరో మూడు వేల కిలోమీటర్లు ఎక్కువ దూరం ప్రయాణం చేస్తాయన్నారు. మంచిర్యాల డిపోలో ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళలకు అన్ని రకాల భద్రత చర్యలు తీసుకున్నా మని ఏదైనా సమస్య వస్తే తనను కానీ, తమ సిబ్బందిని గాని సంప్రదించవచ్చని తెలిపారు. మహిళలకు రక్షణ కోసం తమ ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందితోపాటు, పోలీసు సిబ్బంది సహకారాన్ని కూడా తీసుకుంటున్నామని తెలిపారు. బస్టాండ్ ముందు బస్టాండ్ ఇరువైపులా కొంతమంది ద్విచక్ర, ఇతర వాహనదారులు తమ వాహనాలను పార్కు చేయకుండా, ప్రయానేకులను దృష్టిలో పెట్టుకొని సహకరించా లని కోరారు. తెలంగాణ రాష్ట్ర రవాణా బస్సుల్లో ప్రయాణం సురక్షితమైన ప్రయాణమని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలకు గురి కావద్దని, అందరూ సురక్షితంగా రాకపోకలు సాగించి తమ ఇళ్లకు చేరుకోవాలని ప్రయాణికులకు కోరుతూ, ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి, వరలక్ష్మీ వ్రతం పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా పండుగ సెలవుపై సింగరేణి కార్మికుల్లో ఆశలు

**డబ్ల్యూ సీఎల్ నిర్ణయం లాగే నేడు (రాఖీరోజున) పండుగ సెలవుగా మార్చాలి**




**మంచిర్యాల, 8, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ప్రతి ఏడాది సింగరేణి కార్మికులు ఎదురు చూసే పండుగ సెలవులు ఈ ఏడాది కొన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయన డానికి ఈ ఏడాది అనగా 2025లో అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి ఒకే రోజు రావడమే. దాంతో ఆ రోజున ఒకే సెలవు లభిస్తుందని, దసరాకు ప్రత్యేక సెలవు కోల్పోతామని సింగరేణి కార్మికులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ నేపథ్యంలో దేశంలోని మరో బొగ్గు సంస్థ అయిన డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం సింగరేణి కార్మికులలో కొత్త ఆశలు కలిగిస్తున్నది. డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం ప్రకారం, అక్టోబర్ 2న వచ్చే దసరా సెలవును ముందుకు జరిపి, రక్షాబంధన్ లేదా రాఖీ పండుగ రోజున అనగా ఆగస్టు 9 న వేతనంతో కూడిన సెలవుగా ప్రకటిస్తు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది . దీంతో అక్కడి బొగ్గు గని కార్మికులు రక్షాబంధన్ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకునే అవకాశం లభించింది. డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం మాదిరిగానే సింగరేణిలో కూడా అమలు చేస్తే, కార్మికులకు దసరా సెలవు నష్టం జరగకుండా, రక్షాబంధన్ పండుగకు అదనపు సెలవు లభిస్తుందని సింగరేణి యాజమాన్యంపై కార్మిక సంఘాలు ఒత్తిడి పెంచాయి. సింగరేణి లోని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష, పరదా కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య , కోరిమి రాజ్కుమార్ లు, సింగరేణిలో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఎచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ లు యాజమాన్యానికి వినతి పత్రాలతో పాటు విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా డబ్ల్యూ సీఎల్ నిర్ణయాన్ని ఉదాహరణగా చూపిస్తూ సింగరేణి ఉద్యోగులు ప్రసార మయము, వాట్స్ అప్ ల ద్వార ప్రచారం చేస్తుండటం తో సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే పలు కార్మిక సంఘాల నాయకులు ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఈ సెలవు మార్పు డిమాండ్‌పై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. డబ్ల్యూసీఎల్ మాదిరిగానే సింగరేణిలో కూడా కార్మికులకు దసరా సెలవును రక్షాబంధన్ రోజున ఇస్తారా, లేక మరో ప్రత్యామ్నాయాన్ని ప్రకటిస్తారా అనే అంశం కోల్ బెల్ట్ లో పెద్ద చర్చనీయాం శంగా మారింది. ఈ అంశంపై త్వరలోనే స్పష్టత వస్తుందని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యానగర్లో ఎమ్మెల్యే బొజ్జు ఆదేశాలతో కొత్త రేషన్ కార్డుల పంపిణీ




**ఖానాపూర్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా రేషన్ కార్డులు తోపాటు కొత్త పేర్లు నమోదు సంబంధించి కార్డులను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాలతో ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ ఎనిమిదవ వార్డులో ని ఆరఫాత్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల ప్రొసీడింగ్లను శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ వార్డు ఇన్చార్జి షౌకత్ పాష వార్డు ఆఫీసర్ పాలితి పద్మ బిఎల్ఓ రాజేందర్ గౌడ్ తోపాటు సీనియర్ నాయకులు షేక్ యూసుఫ్ సీనియర్ నాయకులు షారుక్ ఖాన్ పట్టణ మైనార్టీ యూత్ నాయకులు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- భారతీయ జనతా పార్టీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడిన మండల పార్టీ నాయకులు
- ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవాన్ని పెంపొందింప చేయాలి





**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 8 ఆగస్టు :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేరా భారత్ మహాన్ సంకల్పంతో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన వీరులందరికీ స్మరించుకుంటూప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే కార్యక్రమాలను మరియు తిరంగా యాత్ర ర్యాలీ, మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు రమణ గణేష్ శంకర్ ఉత్తమ్ సంతోష్ బోజన్న జగదీష్ కృష్ణ రాజు శేఖర్ లింగన్న నందు ఈశ్వర్ లక్ష్మణ్, వినాయక్ ప్రకాష్ దినేష్ పాడ్ పాటిల్ వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమం

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 8 ఆగస్టు :** బజార్ హత్నూర్ కేంద్రంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున శ్రావణ మాసంలో మహిళలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేద పంతులు ప్రవీణ్ మహారాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గ పాఠశాల సమితి కార్యదర్శి ఓరుగంటి ఇస్తారి పాల్గొని వరలక్ష్మి వ్రతం యొక్క గొప్ప తనం గురించి తెలియజేశారు. వరలక్ష్మి నీ పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానమని అన్నారు. అష్టైశ్వర్యాలు. సంపద. ఆయురారోగ్యాలు.మంచి శిక్షణ. ప్రేమ. కీర్తి.శాంతి. సంతోషము. శక్తి వంటివి. లభిస్తాయని తెలియజేశారు.మరియు భారత దేశ సంస్కృతి సాంప్రదాయాల గూర్చి. క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 100 మంది మాతాలు పాల్గొని సామూహికంగా వరలక్ష్మి వ్రతం పూజను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కాటిపెల్లి నారాయణ రెడ్డి ,సమితి అధ్యక్షులు చట్ల ఉత్తం , పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు కొత్త శంకర్ , రాజన్న. ప్రాధానాచార్యులు వోర్నీ వెంకట రమణ. మరియు ఆచార్య బృందం.విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ సందర్భంగా ఖానాపూర్ బస్టాండ్లో కిక్కిరిసిన మహిళ ప్రయాణికులు



**ఖానాపూర్ ఆగస్టు 8(ప్రజాజ్యోతి) :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ రాఖీ పండగ ముఖ్యమైనది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో రక్షాబంధన్ సందర్భంగా పట్టణంలోని రాఖీల దుకాణాలు నిండి పోగా మహిళలు కొనడానికి బార్లు తీరారు సంవత్సరానికి ఒక మారు వచ్చే రక్షాబంధన్ కార్యక్రమంలో అన్న చెల్లెల రక్తసంబంధాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఒకరికి ఒకరు రక్షగా రాఖీని కట్టి అనుబంధాన్ని ఏర్పరచుకుంటారు ఈ ధర్మిల అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు ఎక్కడున్నా ఈరోజు ఒకరింటికి ఒకరు సోదరుని ఇంటికి సోదర గానీ వచ్చి రాఖీలు కట్టడం కట్టించుకోవడం సాంప్రదాయం దీంతో మహిళలు బస్సు ప్రయాణాలకు వెనకాడకుండా ఎంత కష్టాన్నైనా చేధించి తన సోదరునికి రాఖీ కట్టాలని తన సోదరితో రాఖీ కట్టించుకోవాలన్న తపనతో గమ్యం చేరుకుంటారు దీంతో ఖానాపూర్ బస్టాండ్ లో ముఖ్యంగా మహిళ ప్రయాణికులతో శుక్రవారం కిక్కిరిసిపోయింది శనివారం రాఖీ పండుగ సందర్భంగా సమయం దగ్గర పడడంతో దూర ప్రాంతాల్లో ఉన్న అక్క చెల్లెలు అన్నదమ్ములు పరస్పర ప్రయాణాలు చేసి ఒకచోట కలుసుకొని పండగను జరుపుకుంటారు మొదలే మహిళలకు ఫ్రీ బస్సు దీంతో మహిళలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన పండుగలో మొదటిది రాఖీ పౌర్ణమి కాగా మరింత రద్దీ పెరిగింది అయితే ఆర్టీసీ అధికారుల సైతం రాఖీ పండుగ సందర్భంగా బస్సు సర్వీసులను పెంచుతున్నట్లు గత రెండు రోజుల క్రితమే ప్రకటించడం హర్షనీయం ఏదేమైనా హైందవ సాంప్రదాయంలో పండగలు అంటే ప్రత్యేక తను సంతరించుకొని సంప్రదాయ సిద్ధంగా కుటుంబాన్ని కలిపే విధంగానే పండగలు పూర్వికులు నెలకొల్పడం సంతోషకరమని మహిళా సోదరీమణులు సోదరులు" ప్రజా జ్యోతితో" అన్నారు ఈ రక్షాబంధన్ ఒక్కరోజైనా తిరిగి మళ్లీ 3 64 రోజులు పండగ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పండగ ఎప్పుడు వస్తుందన్న తపన చూసే ముఖ్యమైన పండగ ఇదేనని పలువురు రక్తసంబంధీకులు అన్నారు.



## "ఫ్రైడే -డ్రైడే"సందర్బంగా కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో ఎక్కడ నీళ్లు నిలవకుండా శుభ్రం చేయిస్తున్న వార్డెన్

– శుక్రవారం "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమంలో హాస్టల్లో ఎక్కడ నీళ్లు నిలువకుండ శుభ్రం చేయిస్తున్న వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి



**చిన్నంబావి:మండల, (ప్రజాజ్యోతి) ఆగస్టు 8** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ గారి ఆదేశం మేరకు శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే,"కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడతు – "ఫ్రైడే డ్రైడే"కార్యక్రమం ప్రతి శుక్రవారం హాస్టల్ లో తప్పనిసరిగా వర్కర్స్ సహాయం తో,హాస్టల్లో ఎక్కడ నీళ్లు నిలవకుండా శుభ్రం చేయించడం జరుగుతుంది. వాటర్ ట్యాంక్,బాత్రూమ్ లు,పరిసరాలు, మరుగుదొడ్లు,మేడ పై అంతస్తులో దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో ప్రవేశపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమం సత్పలితాలు ఇస్తున్నందుకు మనకందరికి గర్వకారణం అన్నారు. మన హాస్టల్లో,చుట్టు పక్కన ఎక్కడ నీళ్లు నిలువలేకుండా చూసుకుంటే,మనం అనారోగ్యానికి ఆమడ దూరంలో ఉన్నట్టే అన్నారు. అనంతరం వాటర్ ట్యాంక్,బాత్ రూమ్స్,మరుగుదొడ్లు దగ్గర ఫినాయిల్ తో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. కేవలం ప్రతి శుక్రవారం అనే కాకుండా ప్రతిరోజు విధిగా మన హాస్టల్,మన ఇల్లు,మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,హాస్టల్ వర్కర్స్ నరేష్,గోవిందు,తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**గద్వాల ఆగస్టు08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** నులిపురుగుల నిర్మూలన కోసం1నుండి19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల11న,ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగరావు అన్నారు. శుక్రవారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా ఈ నెల11వ,తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, 1నుండి19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉ ఒడటం వలన వారిలో పోషకాహార లోపం,రక్తహీనత,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపించిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్,అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని, బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, కళాశాలకు ఒక అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరంలోపు (1,71,354)పిల్లలు ఉన్నారన్నారు. ొంసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని,ఎలాంటి అపోహలు ఉ ఒడకూడదన్నారు. మండల స్థాయిలో సంబంధిత విభాగాలు,రెసిడెన్షియల్ విద్యా సంస్థల ఇన్చార్జిలను భాగస్వాములను చేయాలన్నారు. పిల్లలకు చేతుల శుభ్రత,మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని,రెండు సంవత్సరములు ఆ పై19సంవత్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు. భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు,ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా కారణంతో 11వ,తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం18వ,తేదీన మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.తన్వీర్ రిజ్వాన డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను,యాక్షన్ ప్లాన్,మందులు,ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప,జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, మున్సిపల్ కమిషనర్ దశరథ్,ఎస్సి కార్పొరేషన్ ఈడీ నిషిత,ఐటిఐ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసూన రాణి,డా.రాజు, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నట్లు.. లేనట్టా..?

### అయోమయంలో ప్రజలు నాయకులు



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థలు ఎన్నికలు ఉన్నట్ట.. లేనట్లా.. అని నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సెప్టెంబర్ 30 వరకు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని ఎన్నికల సంఘానికి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా పోతున్నది. ఇంతకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయా లేదా అని తెలియక ప్రజలు నాయకులు అయోమయంలో పడుతున్నారు. ఒక పక్కన ఏమో బీసీల రిజర్వేషన్ పూర్తి కాకపోవడంతో ప్రభుత్వము ఎన్నికలు నిర్వహించరాదని ఉద్దేశంతోనే ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో మంత్రులతో వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయమై చర్చించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అయితేనే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాలలో ఎక్కడ వేసిన అభివృద్ధి అక్కడే ఉన్నదని ప్రజలు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎంత త్వరగా నిర్వహిస్తే అంత మంచిగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. మరోపక్కనేమో ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికల విషయమై ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ కోసమై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ అమలు చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు చేసి స్థానిక సంస్థల ఎన్నికల జరపాలని ఏఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున కార్గే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై రెండు రోజుల్లో ప్రకటన చేయబోతుందని నాయకులు చెప్పారు. ఇంతకు ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది త్వరలో తేలిపోతుందని నాయకులు అంటున్నారు. అంతవరకు వేచి చూద్దామని ప్రజలు అంటున్నారు.

## యూరియా బస్తాలు అవసరానికి మించి అమ్మితే చర్యలు





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతులకు అవసరమైనంత మాత్రమే యూరియా బస్తాలను విక్రయించాలని, అవసరానికి మించి అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజనగరంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న ఎరువులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిఏసిఎస్ లో ఎరువుల విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఒక్కో రైతుకు ఎంత మేర యూరియా బస్తాలను అమ్ముతున్నారనే విషయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన దానికన్నా అదనంగా యూరియా బస్తాలను విక్రయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో రైతులకు అవసరమైనంత మాత్రమే యూరియా బస్తాలను విక్రయించాలని, అవసరానికి మించి అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొరత ఏర్పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉ ఒదని దాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారులు దృష్టిసాదించి ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ఎకరానికి ఒకటి లేదా రెండు బస్తాలు మాత్రమే ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎరువుల నిల్వకు సంబంధించిన బోర్డును పరిశీలించారు. ఎప్పటికప్పుడు బోర్డులో ఎరువుల స్టాక్ వివరాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి, సింగిల్ విండో చైర్మన్ రఘు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అమ్మవారి ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు







**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధతో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమాలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్, అమరచింత, నర్వ మండలాల్లో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి





**నర్వ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా ఆత్మకూరు, అమరచింత, నారాయణపేట జిల్లా నర్వ మండలాలలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం బిజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు బంగ్లా లచ్చింకాంతరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు, ఈ సందర్భంగా ఆయన అనుచర బృందంతో కలిసి, ఆత్మకూరు అమరచింత నర్వ మండలాల్లోని వ్యవసాయ పొలాల వద్ద, గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను ఆయా ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి , గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆత్మకూరు మండలకేంద్రంలోని ఇంద్రా నగర్,5 వ వార్డులో స్వంతడబ్బులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ న్యూ ప్రారంభించారు, బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 5 వ వార్డులో ఇంటింటికి వెళ్లి శ్రీ నరేంద్రమోడీ ప్రభుత్వం ద్వారా సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ప్రయోజనాలు ఉన్నవో తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని కోరారు. అనంతరం అమరచింత మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల దినోత్సవంలో పాల్గొన్న తరువాత నూతన పునర్నిర్మాణం చేసే శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయం పూజలో పాల్గొన్నారు. అమరచింత లోని హిందూ స్మశానవాటికలో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ని ప్రారంభించారు. తరువాత మస్తిపురం గ్రామంలో కరెంట్ శ్యాక్ తో మరణించిన రైతుకు న్యాయం చేయాలనీ ఎలక్ట్రిసిటీ ఉన్నతాధికారులతో చర్చించారు. కిష్టంపల్లి గ్రామంలోని 180 వ భూత్ లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు విలేకరుల సమావేశంలో పాల్గొన్న బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్రం నిధులతో నిర్మించే ఏ పథకమైన ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ లేనిదే ప్రారంభ కార్యక్రమాలను పెట్టుకోరాదు అన్నారు. రాష్ట్రం నిధులతో ప్రారంభించే పథకాలకు ఎంపీ డీకే అరుణమ్మ గారికి ముందస్తు సమాచారం ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రిజర్వేషన్ల పేరుతో డ్రామా ఆడుతున్నారని, కామారెడ్డి డిక్లరేషన్ ని ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి 10. హామీలను, పథకాలను పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టని, ఫోన్ ట్యాపింగని , హైడ్రా అని ఇంతకాలం ప్రజల మనసును పక్కదోవ పట్టించిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు బీసీ రీసర్వేషన్ అని కొత్త డ్రామా లేవనెత్తారు బీసీ ల మీద ఇంత అవ్యాజ మైన ప్రేమ వున్న కాంగ్రెస్ నాయకులు తమ మంత్రివర్గంలో ఎంతమంది బీసీ లకు మంత్రిపదవులిచ్చి బీసీ లకు న్యాయం చేసారని ప్రశ్నించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకంలో కొడంగల్ నియోజకవర్గం లోని భూనిర్వాసితులకు ఒకలాగా, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గంలోని భూనిర్వాసితులకు ఒకలాగా న్యాయం చేస్తుంటే మన మంత్రివర్యులు నోరుమెదపడేందుకో మంత్రిగారె వారే సెలవయ్యాలి. బీజేపీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమ్ కావాలని పిలుపునిచ్చారు. నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి %చీ=జు+గూ% ద్వారా మంజూరైన గ్రామ పంచాయతీ భవన స్థల పరిశీలన చేసారు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ గారి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు, అమరచింత, నర్వ మండల అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్సులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, భూత్ లేవల్ అధ్యక్షులు, బీజేపీ పదాదికారులు,జిల్లా మరియు రాష్ట్ర నాయకులూ పాల్గొన్నారు.

## ఇళ్ళ ముందర పరిశుభ్రంగా ఉంచుకోండి



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజాజ్యోతి** ఇళ్ళ ముందర ప్రతి ఒక్కరు కూడా నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులు కోరారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా ఆశా వర్కర్లు అంగన్వాడి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ఇళ్ళ ముందర ఉన్న అపరిశుభ్రత నీటిని తొలగించి వాటిని ఇంటి యజమానుల ద్వారా శుభ్రం చేస్తున్నారు. అపరిశుభ్రతగా ఉంటే అనేక వ్యాధులు వస్తాయని అందుకు ఇంటి యజమానులు కచ్చితంగా పరిశుభ్రత పాటించాలని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సన్నిధిలో డాక్టర్ అశ్విని నవదీప్ రక్తదానం



**దేవరకద్ర ఆగస్టు 8 ప్రజా జ్యోతి** తిరుమల శ్రీవారి సన్నిధిలో మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన డాక్టర్ అశ్విని నవదీప్ శుక్రవారం రక్తదానం చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ తనయుడు , తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అశ్విని నవదీప్ రక్తదానం అవశ్యకతను గుర్తించి ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు వివిధ ప్రాంతాల్లో ఇదివరకు 10 సార్లు రక్తదానం రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. 11వ సారి తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేయాలనే తలంపుతో డాక్టర్ అశ్విని నవదీప్ తిరుమల లోని అశ్విని హాస్పిటల్ (టిటిడి రక్త నిధి కేంద్రం )లో రక్తదానం చేశారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ ను టి టి డి రక్త నిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గౌరి ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. అంతే కాకుండా రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ కు శ్రీవారి ప్రత్యేక దర్శనం అవకాశం కలిగించారు. అనంతరం రక్తదాత డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఉన్నతమైనది అన్నారు. రక్త దాతలు ఆపదలో ఉన్న వారికి ప్రాణ దాతలతో సమానమని అన్నారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేయడం ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు డాక్టర్ నవదీప్ అన్నారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమనే విషయాన్ని యువత గుర్తించి రక్తదానం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా తిరుమల శ్రీవారి సన్నిధిలో రక్తదానం చేసిన డాక్టర్ అశ్విని నవదీప్ ను పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు .




## నేడు శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో గంప జాతర

**మల్దకల్ ఆగస్టు08(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలాక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర శ్రావణ మాస శనివారం సందర్భంగా శనివారం గంప జాతర జరుగుతుందని ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం దేవాలయంలో శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవలో దేవరగట్టు దగ్గరకు వెళ్లి పూజల అనంతరం దశమి కట్టవరకు మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు, గంప జాతర జరుగుతుందని ఆయన తెలిపారు.



## మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి ,ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని మహిళలకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ అక్క తమ్ముడు అన్నా చెల్లెల మధ్య అపారమైన ప్రేమను సూచించే పండుగ రక్షాబంధన్, రాఖీ పండుగ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారం. సోదరుడిని మించిన ధైర్యం.. సోదరిని మించిన స్నేహితులు ఈ భూమి మీద ఎవరూ ఉండరు.. రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ రాఖీ పండుగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం, అదృష్టం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. రాఖీ పండుగ సోదర భావాన్ని పెంచుతుంది అక్కా, చెల్లెళ్ళ రక్ష తమ గురుతర బాధ్యత రక్షా బంధన్. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తుంది. మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది. వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుంది. మహిళల సాధికారత లక్ష్యంగా పని చేస్తోందనీ.. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందినీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## అంగన్వాడి టీచర్ల ధర్నా విజయవంతం చేయాలి-సిఐటియు



**శాయంపేట ఆగస్టు 8 ప్రజాజ్యోతి :** అంగన్వాడి కేంద్రాల్లోనే ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో జరగబోయే అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్ల యొక్క ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, వరంగల్ జిల్లా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరగోని నిర్మల పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో అంగన్వాడిల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలోకి పంపడానికి అనుమతి ఇవ్వరాదని, ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ డ్యూటీలను మిగతా అదనపు పనులను అంగన్వాడీలతో చేయించరాదని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా 100 మంది అంగన్వాడీ టీచర్స్ బి.ఆర్.టి.యు నుండి సిఐటి లో చేరారు. సిఐటియు ఐక్యత పోరాటం నినాదంతో కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందని సిఐటియు ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ యూనియన్ నాయకులు కలకోట్ల జోష్న, సామల కవిత, వంగల రజిత, కొత్త స్వప్న లతో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**తొర్రూరు, ఆగస్ట్ 8 (ప్రజాజ్యోతి) :** విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షులు మైస నాగయ్య తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైస నాగయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యకార్డుపై అన్ని కార్పొరేట్, వైద్యశాలలో ఉచిత వైద్య సదుపా యం కల్పించాలని, ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలని, ప్రతీ నెలా 1వ తేదీన పింఛన బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి అమలు చేయాలని, కాంట్రిబ్యూషన్ ఈ హెచ్ ఎస్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక...** 2025-28 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షునిగా ఇట్టే సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్, కోశాధికారిగా డి.వీరభద్రయ్య, అసోసియేటెడ్ అధ్యక్షునిగా మన్నూరు కోటయ్య, ఉపాధ్యక్షులుగా పి.వినోధారెడ్డి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా పద్మ, సంయుక్త కార్యదర్శిగా బీ. బాలాజీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా చెన్నోజు విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా వెంకటనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వలబోజు సోమయ్య, ఎన్నికల అధికారులు అక్కెర మోహన్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలు

**- గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు**



**రాయపర్తి, ఆగస్టు 8 ప్రజాజ్యోతి :** టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డిల వివాహ మహోత్సవ వేడుకలు పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరగగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వివాహ మహోత్సవ కార్యక్రమాలు మునుముందు ఉన్న చేసుకొని ఆరోగ్యవంతంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,ఆకుల సురేందర్ రావు, ఎండి నయీమ్. పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య, మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వు కాశీనాథం, బిజ్జల సోమన్న, పీరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

**- పారిశుద్ధ్య కార్మికులు మన దేశ సేవకులు - పారిశుద్ధ్య కార్మికులే మన దేశ ప్రజల ఆరోగ్య రక్షకులు**
**- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**

**ఎల్కతుర్తి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వాలు మారుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయ న్నారు చాలీ చాలని జీతాలతో కార్మికుల కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారింది నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 25వేలు ఇవ్వాలన్నారు రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో ఉండే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు అధిక వడ్డీకి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుంది అప్పుల పాలైన కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయి ప్రతినెల 5వ తేదీ వరకు కార్మికుల వేతనాలు చెల్లించాలి ఏళ్ల తరబడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలి ఉద్యోగ గుర్తింపు కార్డును కార్మికులకు ఇవ్వాలన్నారు. మల్టీ పర్పస్ పని విధానంతో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి కార్మికుల నియామకానుసారం పని కల్పించాలన్నారు మన గ్రామాలలో చెత్తను పారిశుద్ధ్యన్ని శుభ్రం చేసి ప్రజలకు ఆరోగ్య రక్షణ ఇచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డు కల్పించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వానికి పేద వర్గాలపై పారిశుద్ధ్య కార్మికులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్పందించి మన దేశ సేవకులు ఆరోగ్య ప్రదాతలైన పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నిరుపేదల సొంతింటి కలను సార్ధకం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మండలం పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 8 ప్రజాజ్యోతి :** నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు అరులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామానికి చెందిన కారు పోతుల పిచ్చమ్మ-సుధాకర్ లకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో,స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా అరులైన నిజమైన పేదవారికె ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరగకుండా అరులకు ఇండ్లు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలలను నిజం చేస్తుందని,అరులు ఎవ్వరైనా ఇండ్ల మంజూరు కాకపోతే ఆందోళన చెందవలసిన అవసరం లేదని అరులందరికీ ప్రభుత్వం తప్పక ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు,నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని గారు ఎంతో కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు చారిత్రాత్మకమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కోఆర్డినేటర్ ఎండీ.నయీమ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,మండల సీనియర్ నాయకులు ఊళ్లేంగల యాదగిరి, మండల నాయకులు చెవ్వు కాశినాధం, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్, మండల యూత్ నాయకులు నరసింహుల రామ్మూర్తి యూత్, స్థానిక నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ




**వెంకటాపురం ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలలో శుక్రవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలలలోని. బర్లగూడెం, ఒంటిమామిడి, మైతాపురం, నూగూరు, రాచపల్లి, తిప్పాపురం, కలిపాక, కొత్తగుంపు, సూరవీడు కొత్త కాలనీ, సూరవీడు, అంకన్న గూడెం, నాయకులగూడెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 400 మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులగూడెం ప్రధానోపాధ్యాయులు పి.సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామాలలో స్వచ్ఛంద సేవా సంస్థలు నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం చాలా సంతోషకరమని,ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్,కంతి ముత్తయ్య, ఉపాధ్యాయురాలు కారం ఇందిరా,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లారీల దుమ్ముతో రోగాల బారిన ప్రజలు

**- నివారణ చర్యలు చేపట్టాలని తహసిల్దార్‌కు వినతి పత్రం - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు**



**వెంకటాపురం ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** వేలాది ఇసుక లారీల వల్ల లేస్తున్న దుమ్ము,ధూళి కారణంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రజలు వివిధ రోగాల పాడిన పడుతున్నారని ఈ సమస్యకు ప్రభుత్వం నివారణకు చర్యలు తీసుకోవాలని శుక్రవారం స్థానిక తహశీల్దార్ వేణు గోపాల్‌కు సిపిఎం బృందం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ.. వెంకటాపురం మండలంలో ప్రస్తుతం నడుస్తున్న ఏడు ఇసుక ర్యాంపులతో పాటు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇసుక ర్యాంపులకు సంబంధించిన లారీలు కూడా మండల కేంద్రం మీదుగా రవాణా జరుగుతుందని,దీంతో వేలాది ఇసుక లారీలు లేపుతున్నా దుమ్ము, ధూళితో ప్రధాన మార్గంలో కూరగాయలు, తిను బండరాలు కలుషితమవుతున్నాయని అన్నారు. దుకాణాల్లోకి దుమ్ము,ధూళి వచ్చి చేరుతుందని దీంతో వస్తువులు పాడవుతుండడంతో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యం మండల కేంద్రానికి వేలాది మంది ప్రజలు తమ అవసరాల కోసం వ్యాపార నిమిత్తం వస్తుంటారని, లారీలు లేపుతున్న దుమ్ము,ధూళి పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు,ఇతర అనారోగ్యా లకు గురికావాల్సి వస్తుందని అన్నారు.ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించారు.మండల కేంద్రంలో దుమ్ము లేవకుండా దుమ్ము నియంత్రణ మిషన్ ద్వారా దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మండలంలో ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక లారీలకు పార్కింగ్ స్థలాలను కేటాయించుకోవాలని, తద్వారా ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని సూచించారు. ప్రతిరోజు ఇసుక ర్యాంపులలో 80 లారీలకు లోడింగ్ పరిమితి ఇచ్చేలా ఉన్నత అధికారులు కృషి చేయాలని మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, గుండమల్ల ప్రసాద్, ఇరుప శీను, కోగిల మాణిక్యం, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ఓట్ల ఏరివేత -అప్రజాస్వామిక చర్య




**తొర్రూరు, ఆగస్ట్ 8 (ప్రజాజ్యోతి) :** బీహార్ రాష్ట్రంలో అక్రమంగా ఓట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం అప్రజాస్వామిక చర్య అని సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి ఎన్నికల్లో గెలవడం కోసం అప్రజా స్వామిక చర్యకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. ఈసీ కక్షపూరితంగా ముస్లింలను బెంగాలీలను ప్రతిపక్ష ఓటర్లను టార్గెట్ చేసుకొని 64 లక్షల ఓట్లను అక్రమంగా తీసివేయడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు. బీహార్ రాష్ట్ర పరిణామాలు దేశ ప్రజలందరినీ ఆందోళనకు గురి చేస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఇలాంటి ఆ ప్రజాస్వామిక చర్యలను వెంటనే నిలిపివేయాలని లేకుంటే ప్రజలు ప్రజాస్వామిక వాదుల నుండి తీవ్ర వ్యతిరేకతను చూడాల్సి ఉంటుందని, వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్మల శ్రీను, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, దొమ్మటి సోమయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, ఏకాంతం, పల్లె వెంకటేశ్వర్లు, యాకన్న, నాగన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం నా బలగం
# మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్






**ఎల్కతుర్తి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :**
ఎల్కతుర్తి మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం హుస్నాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేషానికి ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ విజయం దిశగా అందరు పని చేయాలి. గ్రామ గ్రామానా గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయింది. మనం చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికి నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలి. కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది రైతులకు సాగునీరు అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది మన కేసీఆర్ అయితే కనీసం రైతులకు సాగునీరు అందియ్యక పంట పోలాలు ఎండి పోతున్న పంటించూకోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో ఎల్కతుర్తి, సైదాపూర్, మండల ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టిసిలు, మాజీ వార్డ్ నెంబర్లు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు




**మరిపెడ, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మంజుల గృహంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా మండలంలోని బీచ్ రాజ్ పల్లి గ్రామంలో ఆయన గృహంలో వరలక్ష్మి అమ్మవారి వ్రత పూజలు భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. శ్రావణ శుక్రవారం రెండవ శుక్రవారం సందర్భంగా మరిపెడ మండలంలోని బీచు రాజ్ పల్లి గ్రామంలో వరలక్ష్మి అమ్మ వారి పూజలు గుడిపూడి నవీన్ రావు, మంజుల దంపతులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన హిందూ సంప్రదాయంలో చిన్నప్పటినుండి ఎంతో భక్తితో, అంకితభావంతో మహిళలందరూ జరుపుకునే ఒక పవిత్రమైన పండుగ వరలక్ష్మి వ్రతం.సిరుల లక్ష్మీదేవిని ఆరాధిస్తూ, కుటుంబానికి శాంతి, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలను ఆశిస్తూ జరిగే ఈ వ్రతం ప్రతి స్త్రీ జీవితంలో ఓ గొప్ప అనుభూతిగా నిలుస్తుంది.

ఈ శుభదినాన మీ అందరిలోనూ సిరులు,సంపదలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు విరజిల్లాలని అన్నారు.

# త్రాగునీటి వల్ల చర్మ సమస్యలు

**- పట్టించుకోని గ్రామపంచాయతీ**
**- బోరు నీటితో గ్రామ ప్రజల అవస్థలు చర్మ సమస్యలు వస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతీ**





**రాయపర్తి ఆగస్టు 8 ప్రజాజ్యోతి :** బోరు నీటిని గ్రామంలో విడుదల చేయడంతో నీటిలోఫంగస్ చేరి చర్మ వ్యాధులు ప్రబలుతున్న నీటిని పరీక్షించకుండా వదులుతున్నారని ప్రజల ఆరోపణ నీటిని శుద్ధి చేసి పంపించాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ హనుమాన్ గుడి పక్కన కొన్ని సంవత్సరాల క్రితం వేసినటు వంటి బోరులో ఉప్పు నీటి ద్వారా ఫంగస్ (నాచు) రావడం వల్ల పంపిణీ అవుతున్న నీరు రంగు మారి ఆకుపచ్చగా వస్తు ఆ నీటిని వాడుకుంటున్న వారికి చర్మ వ్యాధులు వస్తున్న ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి నీటిని వదలడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ద్వారా విడుదలవుతున్న బోరునీటి ద్వారా ఆ నీటిని డైరెక్టుగా విడుదల చేయడంతో వాడుకుంటున్నా వారికి గజ్జి గోకుడు ,దురదలు పసిరికలు టైఫాయిడ్ లాంటి వ్యాధులు వస్తున్న గ్రామపంచా యతీ కార్యదర్శి గాని సిబ్బంది గానీ పట్టించుకోకపోవడం ఆ నీటిని పరీక్షలకు పంపకపోవడం తో ప్రజల ఆరోగ్యం పై అధికారులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది ఆ నీటిని వైద్యుల ద్వారా పరీక్షింపజేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా రాస్తారోకో చేస్తామని ప్రజలు చెప్తున్నారు. వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శి అధికారులు స్పందించి స్వచ్ఛమైన శుద్ధిత నీటిని అందింది రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. కనీసం నీటిని క్లోరినేషన్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ వేసి శుద్ధి చేసి పంపించాలని అధికారులను కోరుతున్నారు గ్రామం మొత్తం మిషన్ భగీరథ నీటి నీ అందించకున్న నీటిని వైద్యులతో పరీక్షింపజేసి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని రోగాల బారిన పడకుండా రక్షించాలని కోరుతున్నారు. దీంతోపాటు పరిసరాలను శుభ్రం చేయించి పారిశుద్ధ్యం పై శ్రద్ధ వహించి దోమలు ఈగలు కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ప్రజారోగ్యాన్ని రక్షించాలని వారు కోరుతున్నారు.

## అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్

### వినూత్నంగా రాఖీ ఆకారంలో విద్యార్థులు
### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి, ఆగస్టు,08(ప్రజా జ్యోతి): స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం నాడు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాష్ట్ర ప్రజలకు





రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. అనంతరం వినూత్నంగా విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చుని రాఖీ ప్రత్యేకత తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేష్, రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

చింతపల్లి ఆగస్టు 08 (ప్రజాజ్యోతి): శ్రావణమాసంలో వచ్చే విశేషమైన పండుగలతో అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ సమీపంలో ఉ






న్న నవోదయ పాఠశాలలో వరలక్ష్మి వ్రతం పాఠశాల కరస్పాండెంట్ జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయునిలతో పాటు పాఠశాల విద్యార్థినిలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకొని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వంశీకృష్ణ,పాండు, వెంకటేష్,సంధ్యారాణి, మాలతీ,కావ్య, మమత,శివాజీ, స్వప్న,అమ్రిన్, శిరీష, దివ్య తో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## భారి వర్షానికి కూలిపోయిన ఇల్లు

### ఎమ్మెల్యే ఆదుకోవాలని పేద కుటుంబం వినతి

భువనగిరి,ఆగస్ట్ 8(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని,ఖాజి మహేల్లా లో ఉన్నటువంటి నిరుపేద




కుటుంబానికి చెందిన వ్యక్తి ఇల్లు నిన్న పడిన వర్షాలకు మొత్తం కూలిపోయింది. అతడు సమోసా లు అమ్ముకొని జీవనదారం కొనసాగిస్తాడు. ఆ నిరుపేద వ్యక్తి సంబందించిన ఇంటి సామాన్లు,మరియు పిండి రుబ్బే మెషిన్ కూడా పూర్తిగా దెబ్బ తిన్నది కావునయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వం నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఎర్ర పార్వతమ్మ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి, ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం ఎర్రపార్వతమ్మ అకాల మరణం





తో మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మేడ బోయిన రాంబాబు యాదవ్, ముక్కెర మహేష్, కొమ్మనబోయిన రాజు, మంటిపల్లి నాగరాజు, ప్రజ్ఞా పురం శీను, విజయ్, నరసింహ, మాదాసు నరసింహ, తెలుసు రి నరసింహ, దూదిమెట్ల వెంకన్న పాల్గొన్నారు.

# ఆంధ్రా టు గుజరాత్..

- పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు...
- అడ్డుకున్న వాడపల్లి పోలీసులు
- 30టన్నుల బియ్యం లారీ పట్టివేత
- 6గురు నిందితుల అరెస్టు

మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): ఏపీ లోని గుంటూరు కేంద్రంగా... రెండు




తెలుగు రాష్ట్రాలలో లబ్ధిదారుల నుండి పిడిఎస్పి అని తక్కువ ధరకు కొనుగోలు చేసి... ఇతర రాష్ట్రాలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ దందా రాయుళ్ల ఆట కట్టించారు. నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీసులు. శుక్రవారం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి కేసు వివరాలను వెల్లడించారు డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు. గుంటూరు పట్టణం బాలాజీ నగర్ కు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్, చామలమూడి గ్రామానికి చెందిన వెంకట సుబ్బారావు కు చెందిన పద్మజా రైస్ మిల్లులో పనిచేస్తూ అక్రమ దంధాకు తెరలేపాడు. సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని ఆర్మూర్, ఒడిస్సా, గుజరాత్, తమిళనాడు పుదుచ్చేరి, కాకినాడ ప్రాంతాలకు భారీ ఎత్తున తరలిస్తూ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ



వ్యాపారానికి సజావుగా వాహనాలను దాటించేందుకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కు చెంది మహేష్ రెడ్డి కి నెలకు 3 లక్షల రూపాయల చొప్పున చెల్లించేవాడని, బియ్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేసేందుకు నరసరావుపేటకు చెందిన రమేష్, శ్రీనివాస్ అలియాస్ వాసు, యాటకూరుకు చెందిన సాయి లు సహకరించడంతో వారికి రెండు శాతం కమిషన్ చెల్లించేవారని తెలిపారు. ఈ క్రమంలో గుజరాత్ కు చెందిన మన్సుక్ భాయ్ అనే వ్యాపారి తనకు 30 టన్నుల పిడిఎస్ బియ్యం కావాలని తెలపడంతో ఈనెల 7వ తారీఖున లారీలో గుజరాత్ కు పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పక్క సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాలతో సరిహద్దు చెక్పోస్ట్ వద్ద మాటువేసిన ఎస్ ఐ ఎ.శ్రీకాంత్ రెడ్డి బియ్యం లారీ ను, డ్రైవర్ మను భాయ్ మక్వానా ను అదుపులోకి తీసుకున్నారు. బియ్యం లారీని దాటించేందుకు పైలట్ గా వస్తున్న నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన బియ్యం విలువ బహిరంగ మార్కెట్లో 10.50 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ సంఘటనలో నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చాకచక్యంగా అక్రమ దందాకు అడ్డుకట్ట వేసిన వాడపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి, త్రిపురారం ఎస్సై కే నరేష్, సిబ్బంది ని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఓట్ల తొలగింపు పై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు పై ఎన్నికల సంఘం, కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు పట్టణం లో శుక్రవారం సిపిఎం కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను ఓటర్ జాబితాలోనుండి తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారనిధ్వజమెత్తారు. అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక




అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వం,ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రేమిడాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, అరుణ, ఊర్మిళ, గోవర్ధనా, దేవయ్య, పిల్లుట్ల సైదులు, అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, వదూద్, ఆశీర్వాదం, రవి నాయక్, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, పాపిరెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి

మునగాల ఆగస్టు 08 (ప్రజా జ్యోతి): వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభ సందర్భంగా కలకోవా, జగన్నాధపురం, నరసింహుల గూడెం, రేపాల, సీతనగారం, విజయ రాఘవపురం, గ్రామాలలో కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ ఆయా గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం నాలుగు లేబర్ కోడ్ రద్దుకై కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం వసూలు చేసిన సేస్ నిధులను వారికోసం వినియోగించకుండా ఇతర ఖాతాలోకి మళ్లించడం సరి అయినది కాదని అన్నారు. నిర్మాణ రంగా కార్మికుల ప్రయోజనాలు కోసం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు, మండల కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, వెంకటేశ్వర్లు, అయ్యన్న,రమేష్, వెంకయ్య, వీరబాబు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు సీపీఐ(ఎం)

నాంపల్లి, ఆగస్టు,08(ప్రజా జ్యోతి): మండలంలోని పసునూరులో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడపగడపకు సీపీఎం బృందం పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి




చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం 11ఏళ్ళుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పాలన కొనసాగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందన్నారు. పల్లె వెలుగు బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మారు మూల గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు పునరుద్ధరించాలని ఆయన అన్నారు. ఆగస్టు 12,13 న కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలను ఘనంగా నిర్వహించాలన్నారు. క్యూబా సంఘీభావ నిధిని కార్మిక వర్గం నుండి వసూలు చేసి జిల్లా కేంద్రానికి పంపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాంపల్లి నాంపల్లి మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, అందుగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### వాయిలసింగవరం గ్రామ రైతుల ఆవేదన

అనంతగిరి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామ ఊర చెరువు మరియు చిన్న చెరువు క్రింద ఉన్న



వరి పొలాలు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా నష్టపోయాయి. వరి పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు ఆవేదన వ్యక్తంచేశారు ఇటీవల వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరిపంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు కొల్లు సుబ్బారావు, రేవూరి శ్రీనివాసరావు, కంటు శ్రీకాంత్, దాసరి లక్ష్మినర్సు, జొన్నలగడ్డ సైదులు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు

## పేద ప్రజల పక్షాన పండుగ సాయన్న పోరాటం ఆదర్శం!

### - బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పేదల కోసం పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర



ప్రయత్నం చేసిన పండగ సాయన్న జీవితం ఆదర్శనీయమన్నారు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ .స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో సాయన్న జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలోజన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలి అని అన్నారు. అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్, కరణం పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ వారి ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని, అటు పిమ్మటధనవంతులను, భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకుపంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారనిఅన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య,రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ , చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురువనున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలని సూచించారు.



చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోవద్దన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దన్నారు. నదులు, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దన్నారు. పోలీస్ శాఖ 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని ఎస్సై మండల ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని చెట్ల ఉండకూడదని పేర్కొన్నారు.

## మొదటి వర్ధంతి సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదానం

కోదాడ టౌన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల



రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో కోదాడ పీఎం శ్రీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కడారు రామకృష్ణ వారి తండ్రి కడారు పెద్ద పాపయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం పేద అనాధ పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా పేద పిల్లలకు సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. భవిష్యత్తులో కూడా శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారు వెంకటమ్మ, ధనలక్ష్మి, మోక్షిత, చంద్ర ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీవీబీ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు



**భిక్కనూరు ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో టీజీవీబీ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ రాఖీ అంటే నామమాత్రపు కట్టేసుకునే దారం కాదని, అన్నాచెల్లెళ్ల బంధాన్ని సమాజానికి తెలియజేసే గొప్ప పండుగని ,రాఖి కట్టే ముందు ప్రతి ఒక్కరు నువ్వు నాకు రక్ష నేను ఒక రక్ష అని మాట ఇస్తూ రాఖీ పండుగ వేడుకలను జరుపుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత రాఖి పండగ జరపాలని దీని ద్వారా విద్యార్థిని, విద్యార్థుల్లో సత్ప్రవర్తన తో పాటు మంచి అలవాటు గా మారుతుందని తెలిపారు.ఈ రాఖీని కుటుంబ సభ్యులతో అందరూ ఆనందంగా జరుపుకోవాలని అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు విజయ్ ,అభిషేక్, కృష్ణ, పజిల్, అఖిల్ ,ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మండల ఆరోగ్య ప్రత్యేక అధికారి





**భిక్కనూరు ఆగస్టు 8( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం రోజు గ్రామంలోని ఒకటవ ఉప కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉపకేంద్రంలో అందుతున్న సేవలను గురించి స్పెషల్ ఆఫీసర్ అడిగి తెలుసుకున్నారు.ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని ,మందు లు ఎంత మేరకు నిలువ ఉంటున్నాయని ,రోజు ఎంత మంది రోగులు పరీక్ష నిమిత్తం వస్తున్నారన్న విషయాలను ఏఎన్ఎం శామలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య ఉపాధ్యాయ కేంద్రంలోని ప్రతి గదిని పరిశీలించి మందుల స్టోర్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .ఏఎన్ఎం ను ఆశలను వెంటబెట్టుకొని కార్యక్రమం లో ఈరోజు జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రతి ఇంటి యజమాని బాధ్యతతో ఉండి ఇంటి పరిసర ప్రాంతాలను వారానికి ఒకసారి శుభ్రపరచుకొని కుండీలలో నీరు నిలవ లేకుండా చూసుకొని మళ్లీ ఆరిన తర్వాత వాటిని నీటితో నింపుకోవాలని తద్వారా ఈ సీజన్లో వచ్చే విషపూరిత జ్వరాలు నుండి బయటపడచ్చని ఆయన తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి యమిమా, మండల విస్తరణ అధికారి వెంకటరమణ మండలంలోని ఉపకేంద్రాలలో ఇస్తున్న అవగాహన సదస్సుల వల్ల ప్రజలు అప్రమత్తం చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెర్ప్ సీఈఓకు కమ్మర్‌పల్లి మండల సమాఖ్య పిండివంటలు



**కమ్మర్ పల్లి ఆగస్టు 8,ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో మహిళా సమాఖ్య సభ్యురాలు తయారుచేసిన పిండి వంటలు రాష్ట్ర రాజధానికి చేరాయి. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) దివ్య దేవరాజన్ ఐఏఎస్ కు కమ్మర్ పల్లి సమాఖ్య సభ్యురాలు వనజ పెద్దమ్మ తల్లి హోమ్ ఫుడ్స్ పేరుతో తయారుచేసిన పిండివంటలను అందజేసినట్లు ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎర్గట్ల ఏపీఎం కుంట గంగాధర్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెర్ప్ ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ నాయకులు ఏపూరి నరసయ్య, బాణాల రాజారెడ్డి, మహేష్, జానయ్య, యాదగిరి, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**మోర్తాడ్ ఆగస్టు 08(ప్రజాజ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని వరి పంటను మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు ప్రస్తుతం వరి నాటి 30 రోజులు అయిన పొలాల్లో కాండంతొలుచు పురుగు తాటాకు తెగులు మరియు వరి ఈగ ఉధృతి గమనించడం జరిగిందని తగిన సమయంలో నివారణ చర్యలు చేపట్టినట్టు అయితే నష్టం తీవ్రత తక్కువగా వుండి మంచి పంటని సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. కాబట్టి రైతులు కాండంతొలుచు పురుగు గమనించినట్టు అయితే నివారణకు కార్బోఫురోన్ 3జి10 కిలోలు ఎకరాకు లేదా క్లోరాన్ట్రోనిలిప్రోల్ 0.4 జి4కిలోలు ఎకరాకు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి8 కిలోలు ఎకరాకు అలాగే తాటాకు తెగులు గమనించినట్టు అయితే క్లోరైపీరిఫోస్ 320మి.లి లేదా ప్రొఫెనపోస్400%ఎత్రీ% వాడుకోవాలని అలాగే వరి ఈగ గమనిస్తే క్లోరైపీరిఫోస్ 320 %ఎత్రీ% ఎకరాకు వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిపాల్ రాజ్ భరత్ వెంకటి పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్




**మోర్తాడ్ ఆగస్టు 08(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలం లోని దొంకల్ వడ్డెర కాలనీలో గత నెలలో జరిగిన ఒక హత్య కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని భీంగల్ సి ఐ పొన్నం సత్యనారాయణ తెలిపారు. మోర్తాడ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో భీంగల్ సి ఐ పొన్నం సత్యనారాయణ ఎస్ ఐ రాము వివరాలు తెలుపుతూ గత నెల 26న అర్ధరాత్రి సమయంలో వడ్డెర కాలనీ లో నిందుతుడు ఒల్లెపు నాగరాజు, అతని దగ్గర పనిచేసే షైక్ రహమాన్ లు మద్యం తగుతుండగా ఇద్దరి మధ్య డబ్బుల విషయం లో గొడవ జరిగిందన్నారు. ఆ సమయం లో నిందుతుడి ఒల్లెపు నాగరాజు షైక్ రహమాన్ ను కట్టేతో దాడి చేసి పారిపోవడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన షైక్ రహమాన్ రక్త గాయాలతో ఆర్మూర్ ప్రభుత్వ హాస్పిటల్ నందు చనిపోయాడని అన్నారు. శుక్రవారం రోజున నిందితుడు నాగరాజు మోర్తాడ్ లోని రైల్వే స్టేషన్ ఉన్నట్టు సమాచారం అందడంతో భీంగల్ సిఐ పొన్నం సత్యనారాయణతో పాటు ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి మోర్తాడ్ రైల్వే స్టేషన్ దగ్గర తనిఖీ లు నిర్వహించి నిందుతుడు ఒల్లెపు నాగరాజును పట్టుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు.

## ఘనంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు





**రాజంపేట, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయగా, అనంతరం బస్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్ట చంద్రం, యూత్ అధ్యక్షులు కృష్ణారావు, మాజీ వార్డ్ మెంబర్ ఇమ్రాన్ అలీ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు జమీల్, రహమత్, శివాయపల్లి గ్రామ అధ్యక్షులు ఆనందరావు, పందుల స్వామి, పందుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్యార బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ పాఠశాలలో రాఖీ పండుగ సంబరాలు

**మాచారెడ్డి జూలై 7.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా పాఠశాల ఆవరణలో రాఖీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పి శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులకు రాఖీ పండుగ యొక్క విశిష్టతను అలాగే భవిష్యత్తు లో అన్నా చెల్లెలు ,అక్క తమ్ముడు యొక్క సంబంధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ రాఖీ పండుగ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రాఖీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు రాఖీ పండుగ గురించి తెలియజేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ప్రవీణ్ అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం నుండి టి బాలాజీ మృతి




**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఈరోజు ఉదయం తెల్లవారు జామున సుమారు 1,50గంటలకు రూప్ల నాయక్ తండా గ్రామస్తుడైన టీ బాలాజీ, తండ్రి నరసింహ, వయసు 50 సంవత్సరాలు, కులం ఎస్టి లంబాడా, వృత్తి కూలి పని, అను వ్యక్తి రోజు నిన్న మధ్య రాత్రి సమయంలో రూప్లా నాయక్ తాండ గ్రామం నుండి దేవి తాండ గ్రామానికి నడుచుకుంటూ వస్తున్న క్రమంలో మృతుడు దేవి తండా గ్రామ శివారులో నేషనల్ హైవే ఎన్ హెచ్ 44 పై మోతిలాల్ దాబా వద్ద కు వచ్చేసరికి ఏదో గుర్తు తెలియని వాహనం అతివేయంగా ఆజాగ్రత్తగా వచ్చి ఈ బాలాజీని ఢీ కొట్టి ఆపకుండా వెళ్లడంతో తలకు ఆపకుండా వెళ్లిపోవడంతో తలకు కాళ్లకు చేతులకు నడుముకు గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని యొక్క కొడుకు తుంగర్ పవన్ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్..



**కమ్మర్ పల్లి ఆగస్టు 08,ప్రజా జ్యోతి.** మెట్టుపల్లి నుండి కమ్మర్పల్లి కి స్కూటీ పై గంజాయి అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు వస్తున్నారని సమాచారం తెలిసి, కమ్మర్పల్లి శివారులోని రైస్ మిల్ దగ్గర సిబ్బంది తో కలిసి తనిఖీ చేయగా, స్కూటీ డిక్కీ లో 4 గంజాయి పాకెట్స్ సుమారు 20గ్రాములు లభించయని యస్ ఐ అనిల్ రెడ్డీ తెలిపారు. బండి నడిపుతున్న వ్యక్తి నాంపెల్లి వికాస్ మెట్టుపల్లి గ్రామం అతను కమ్మరపెల్లి కి చెందిన షేక్ ఇమ్రాన్ తో కలిసి గంజాయినీ కమ్మర్పల్లి కి చెందిన వ్యక్తులకు అమ్మడానికి తీసుకస్తున్నామని, ఇంతకు ముందు కూడా షేక్ ఇమ్రాన్, వికాస్ దగ్గర గంజాయి కోని అమ్మేవాడని తెలిపినాడు. విరి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింద న్నారు.

## మినీ స్టేడియానికి స్థలానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**గాంధారి ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలానికి మినీ స్టేడియానికి గాంధారి మండల కేంద్రంలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మినీ క్రీడా మైదానానికి సంబంధించి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావుకు గాంధారి మండల ప్రజల తరపున. యువజన సంఘాల తరపున క్రీడాకారుల తరపున గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 8. (ప్రజాజ్యోతి)** శుక్రవారం జిల్లా కలెక్టర్ భారీ వర్షంలో పాల్వంచ మండలంలోని భవానిపేట్ నుండి పోతారం వెళ్లే దారిలో గల భావానీపేట్ వాగును ఉధృతిని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ఉధృతి అధికంగా ఉన్నందున నీటి ప్రవాహము వంతెన కంటే ఒక ఫీట్ వరకు రాకముందే ఈ దారిలో వాహనములు మరియు మనుషులు, జంతువుల రాకపోకలు ఆపివేయాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ మరియు డిఈలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు వర్ష సూచికలు తీసుకొని గ్రామాల వాట్సఅప్ గ్రూపులు మరియు దండోరా ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేసిన కలెక్టర్

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జూలై 8. (ప్రజాజ్యోతి)** శుక్రవారం జిల్లా కలెక్టర్ రామారెడ్డి మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 92 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామారెడ్డి మండలంలో 704 నూతన రేషన్ కార్డులు మరియు 1457 పాత రేషన్ కార్డులో సభ్యుల చేర్పులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పల్వంచ మండల కేంద్రంలోని రైతు వేదికలో 91 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను మరియు పాత రేషన్ కార్డులలో 54 మంది నూతన సభ్యుల చేర్పు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్వంచ మండలంలో 202 నూతన రేషన్ కార్డులు మరియు పాత రేషన్ కార్డులలో 229 మందిని నూతన సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పొందడం మాత్రమే కాకుండా నిరుపేద ప్రజలకు ప్రభుత్వం కల్పించే వివిధ పథకాలను మరియు సౌకర్యాలను పొందవచ్చని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, రామారెడ్డి తాసిల్దార్ ఉమలత, ఏఎస్ఓ స్వామి, పల్వంచ తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలో అమల వుతున్న పథకాలు




**కమ్మర్‌పల్లి ఆగస్టు 08, ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అభివృద్ధి పథకాలతో వేగంగా ముందుకు సాగుతోంది, ప్రజా సమస్యల పరిష్కారం మౌలిక వసతుల విస్తారణ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామా మహేందర్ మాట్లాడుతూ,బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో ఎక్కడ లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి. నూతన సీసీ రోడ్ల నిర్మాణం ఇందిరమ్మ పథకం కింద నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణం, రైతు కుటుంబాలకు సన్నపు వడ్ల కొనుగోలు బోనస్ అందజేత, మౌలిక వసతులు అభివృద్ధి వంటి వేగవంతంగా కొనసాగుతున్నాయి,ప్రజల అవసరాలు తెలుసుకొని,వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన తెలిపారు. గ్రామాల వారీగా నిత్యం సుడిగాలిలా పర్యటిస్తున్నారు అన్నారు.

## ఇందల్వాయి తాసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ రాజేందర్ కుమార్



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో రాజేంద్ర కుమార్ తనిఖీ చేశారు ఇందులో బాగా పలు రికార్డులు పరిశీలించి ఎలాంటి అవకతవకలు ఉన్న వాటిని సరి చేసుకోవాలని ఎమ్మార్వో వెంకట్రావుకు ఆయన తెలియజేశారు అనంతరం భూభారత్ రికార్డును పరిశీలించి వీటిని త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని రాజేంద్ర కుమార్ అన్నారు అధికారులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన ఎమ్మార్వో కు వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్రావు ఆర్ఐ మోహన్ డిటి శైలజ సీనియర్ అసిస్టెంట్ చరణ్ అనిత ఆపరేటర్ రాజు గణేష్ బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**సిరికొండ ఆగస్టు 8 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు. సిరికొండ మండలం గోప్యా నాయక్ తండ శివారులో ఉన్న చంద్రు మహారాజ్ ఆలయ సమీపంలో శుక్రవారం గడ్డం మీది తాండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రెండు ట్రాక్టర్లలో తరలిస్తుండగా వారిని పట్టుకుని అదుపులోకి తీసుకొని ట్రాక్టర్లలను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జె రామకృష్ణ తెలిపారు.

## బీఆర్ఎస్ రైతు మహా మహాధర్నా విజయవంతం

- బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం
- గులాబీ శ్రేణుల్లో నూతన జోష్ నింపిన ధర్నా
- నినాదాలతో మార్మోగిన రైతు ధర్నా వేదిక, ప్రాంగణం
- రైతులకు, బీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు
- మాజీ ఎమ్మెల్యే యం పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )** రైతు మహాధర్నాను విజయవంతం చేసిన ప్రతి రైతు ,బిఆర్ఎస్ శ్రేణులకు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గురువారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రైతు మహాధర్నా విజయవంతం అయ్యిందని ఈ మహా ధర్నాలో ముఖ్య అతిథులుగా మాజీమంత్రిలు తన్నీరు హరీష్ రావు,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లు పాల్గొనడం సంతోషకరమని అన్నారు.మెదక్ జిల్లా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, జిల్లా రైతాంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడైనా బిఆర్ఎస్ రైతుల పక్షాన అన్ని వర్గాల ప్రక్షాళన ఉద్యమం చేస్తామని తెలిపారు.ఈ మహాధర్న ఇంత భారీ విజయవంతం అవ్వడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మెదక్,నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరు ఈ రైతు మహాధర్నా సభకు హాజరై విజయవంతం చేసినందుకు వారికి కూడా మనస్ఫూర్తిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం, రక్షాబంధన్





**జహీరాబాద్,ఆగష్టు 08( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణ పరిధిలోని శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వతాన్ని మరియు ముందస్తు రక్షాబంధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన వక్తగా విచ్చేసిన మర్పల్లి రామ్ రెడ్డి తెలంగాణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్టతను తెలియజేస్తూ శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారని అన్నారు. అలాగే రక్షాబంధన్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం వెంకటయ్య ఉపాధ్యాయు లు శివశంకర్ అరుణ స్వరూప మాణిక్యమ్మ రాజేశ్వరి సువర్ణ అనిత మందాకిని నాగలక్ష్మి మరియు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయాన్ని యువత ప్రోత్సహించాలి

- వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు ( ప్రజా జ్యోతి )** నంగునూరు మండలం వెంకటాపూర్ లో ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని , యువత సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలోని వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ యాంత్రిక వ్యవసాయం ఎక్కువగా రసాయనిక మందులపై ఆధారపడుతోంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. గత నాలుగు సంవత్సరాలుగా మేము భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నాం. అధికంగా పురుగుమందులు వాడటంవల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరం" అని తెలిపారు. ధాన్యం, కూరగాయలు, ఫలాల్లో క్రిమిసంహారక అవశేషాలు తగ్గుతాయి తద్వారా ఆరోగ్యం పెరుగుతుంది.రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది వ్యవసాయంలాభదాయకమవుతుంది. జాతీయ, ప్రపంచస్థాయిలో కొనుగోలు శక్తి పెరిగి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల డిమాండ్ కూడా పెరుగుతుంది.సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సహజ సారం సహజ నిర్మాణ సంరక్షణ జరుగుతుంది నేల లోని ఉపయోగకర సూక్ష్మ జీవులు వేగంగా విస్తరిస్తాయి. రసాయన క్రిమిసంహారకాల వినియోగం ద్వారా పర్యావరణం రైతు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటున్న నేపథ్యం లో ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్గానిక్ వ్యవసాయం ఉపయోగపడుతుంది అని తెలిపారు.రైతు అనుభవాలు తెలుసుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఆయన తమ పొలాన్ని శిక్షణ కేంద్రంగా ఉపయోగించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆర్గానిక్ వ్యవసాయం పై ప్రజల్లో అవగాహన పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ రీసెర్చ్ పల్లవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు జిల్లా వ్యవసాయ విస్తరణ కేంద్రం, తోర్నాల అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో రైతుల తిప్పలు

- పాలమాకుల సొసైటీ వద్ద చెప్పులు లైన్లో పెట్టి పడి గాపులు





**నంగునూరు ( ప్రజా జ్యోతి )** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్న సంఘటన శుక్రవారం రోజు నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని సొసైటీ వద్ద రైతులు లైన్ లో చెప్పులు పెట్టి మరి పడికాపులు కాస్తున్నారు. రైతులు మాట్లాడుతూ రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్న రెండు బస్తాలు మాత్రమే ఇస్తా ఉన్నారు. చివరి వరకు లైన్ కట్టిన బస్తాలు అయిపోయినాయి. అని నిర్లక్ష్యపు సమాధానం చెప్తా ఉన్నారు. ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడపా తడప వర్షాలతో పంటలు సాగు చేస్తున్న రైతన్నకి ఎరువుల కొరత, లేకుండా చేయాలని తక్షణమే ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు దృష్టి సారించి యురియా బస్తాలు అందించాలని రైతులు తెలిపారు

## తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 8** మండల పరిధిలోని రాముని పట్ల గ్రామంలో తండ్రి మృతి చెందగా కూతురు అంత్యక్రియలు నిర్వహించింది స్థానిక వివరాలు గ్రామానికి చెందిన కర్రే శంకరయ్యకు భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు అంత్యక్రియలు నిర్వహించి తండ్రి యొక్క రుణం తీర్చుకుంది.

## రహదారులన్నీ గుంతల మయం.. గుంతలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలు..

- పారిశ్రామిక ప్రాంతం కావడంతో భారీ వాహనాలు వెళ్లడంతోనే గుంతల ఉమాయంగా మారిన బీటీ రోడ్లు
- ఉన్న రోడ్లకు సూచిక బోర్డు లేక రాత్రివేళలో ప్రయాణికులకు ప్రమాదాలు తప్పడం లేదు





**మనోహరాబాద్, ఆగస్టు 08 ( ప్రజా జ్యోతి )** రోడ్డు గుంతల మయంగా మారడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతున్న రోడ్లను పట్టించుకునే అధికారులే కరువయ్యారని పలు ప్రయాణికులు వాపోతున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్, మండలంలోని కాలాకల్ నుంచి ముప్పిరెడ్డిపల్లి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో పాదాచారులకు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం కావడంతో భారీ వాహనాలు ఓవర్ లోడుతో వెళ్లడంతో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయి. బీటీ రోడ్లకు మూల మలుపుల వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు వెంట వెళ్లాలంటే ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో ప్రయాణిస్తున్నారు. 44వ జాతీయ రహదారికి కూత వేటు దూరంలో రోడ్లన్నీ శిథిలావస్థకు చేరడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ అధికారులు ఈ రోడ్లను చూసి చూడనట్లుగా వదిలేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు ప్రయాణికులుమండిపడుతున్నార. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి రోడ్లను బాగు చేసి ప్రయాణికులు సమయానికి గమ్యానికి చేరేటట్లుగా బాధ్యత తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఖబర్దార్

- టిఎన్జీవోస్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ ఆగ్రహం
- జిల్లా పాలనాధికారికి, ఇతర ప్రభుత్వ అధికారులకు నాన్ గెజిటెడ్, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, అండగా ఉంది.
- మెదక్ పాలనాధికారి మనోభావాలు దెబ్బతిస్తే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎటువంటి వారి నైనా సహించం
- బహిరంగ క్షమాపణ చెప్పాలి, అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి. లేదంటే రాజీనామా చేయాలి.
- నిరసనలు నినాదాలతో మారుమోగిన కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం





**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ,08 ఆగస్టు :** కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై నిరసనలు తెలియజేస్తూ టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈనెల 7వ తేదీన మెదక్ కలెక్టరేట్ కార్యాలయ ధర్నా చౌక్ వద్ద టిఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా నిర్వహించారు. ఆ సమావేశంలో దుబ్బాక శాసనసభ్యులుమాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.ఈ వ్యాఖ్యలకు నిరసనగా ముక్తకంఠంతో ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.మెదక్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాల పట్ల జవాబుదారి తనం పారదర్శకత లక్ష్యంగా మెదక్ జిల్లాలో ప్రగతి పాలన అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ సమిష్టిగా కృషి చేస్తారని అటువంటి సమర్థ వంతమైన పాలన అందిస్తున్న జిల్లా కలెక్టర్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని తెలిపారు. ఇకముందు ఏ ప్రభుత్వ అధికారికైనా అన్యాయం జరిగితే వారిపై అనూష వ్యాఖ్యలు చేస్తే వారికి అండగా మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ అండగా ఉండటంతో పాటు వారిని రక్షించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకతీతంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో ప్రభుత్వ అధికారులు అమలు చేస్తారన్నారు. మెదక్ జిల్లా ప్రభుత్వ అధికారులు విధుల పట్ల చిత్తశుద్ధిఅంకితభావంతో పనిచేస్తారని తెలిపారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ విటల్, టీఎన్జీవో సెక్రెటరీ రాజ్ కుమార్, క్లాస్ ఫోర్త్ అధ్యక్ష కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్ అలీ, ఎస్ టి యు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, టి టి యు అధ్యక్షులు శివయ్య, టిఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజాలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు జంగం నగేష్, గోపాల్, శ్రీ హర్ష ధనుంజయ్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సైని శాలువాలతో సన్మానించిన ముస్లిం మైనార్టీ సోదరులు



**కొల్చారం( ప్రజాజ్యోతి)** కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను మైనార్టీ సోదరులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మహమ్మద్ ఈసాక్, మాజీ కోఅప్షన్ సభ్యులు ఖదీర్, ఫైయజ్, మున్ను, రియాజ్, యునుస్, సమీర్, హైమద్, అర్షద్, మహబూబ్, సయ్యద్ ఫాహాద్ పాషా, అదిల్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

- కాంగ్రెస్ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి)** మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి అని కోరుతూ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అజ్మీర్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు అధికారం ఇస్తే లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నాశనం చేశారూ అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది అని అన్నారు. మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేసుతున్నారు అని మహిళలను కోటీశ్వరులుగా చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధముగా బిసి కులగణన చేసి చూపెట్టారు అని అన్నారు. బిసి బిల్లును ఆమోదించకుండా బీజేపీ కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తు ఉంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నరు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు సాధిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ రాష్ట్ర సెక్రటరీ అర్షద్ పాల్గొన్నారు

## బీహార్ ఓట్ల తొలగింపు అప్రజా స్వామికం

మండల కార్యదర్శి తాడూరు రవీందర్

**కొమురవెల్లి ఆగస్టు 8, (ప్రజాజ్యోతి)** సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించి ఇందులో ప్రతిపక్షాలు మైనార్టీ ఓట్లను



తొలగించడాన్ని సిపిఎం కొమరవెల్లి మండల కమిటీ కార్యదర్శి తాడూరు రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాడూరి రవీందర్ మాట్లాడుతూ బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రధానంగా బీహార్లో ఎస్సీ నియోజకవర్గాలు అధికంగా ఉన్న ఓట్లు తొలగించారని, మళ్లీ ఎన్ డి ఏ కూటమి గెలవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు అంబేద్కర్ రాజ్యాంగంతో ప్రస్తుతం బడుగులకు కలుగుతున్న కొద్దిపాటి ప్రయోజనం కూడా అందకుండా చేయాలని చూస్తుందన్నారు బిజెపి సిద్ధాంతాలతో బడుగులకు ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాలు దూరమయ్యే ప్రమాదం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల నాయకులు భక్కెలి బాలకిషన్ ఉల్ల%శీ%పల్లి సాయిలు కర్రోల ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ తాడూరి నరేష్ నూకల శ్రీనివాస్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలి వదిలేసింది



**నంగునూరు ( ప్రజా జ్యోతి )** నంగునూరు మండలంలో యూరియా కొరత, విత్తనాల తిప్పలు పడుతూ రైతులు ఉన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పూర్తిగా గాలికి వదిలేసింది. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, ఆరోపించారు శుక్రవారం రోజు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో నాయకులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నాయకులు రాగుల సారయ్య,అనగోని లింగం గౌడ్ లు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఒక యూరియా విషయంలో కాకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు మీకు చిత్త శుద్ధి ఉంటే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హయాంలో రైతులకు సరిపడా యురియా అందించిందని గుర్తు చేశారురానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో రైతులు బీసీ ప్రజానీకం కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్తారని ఖచ్చితంగా రైతులకు సరిపడా యూరియా అందించక పోతే బిఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ గౌడ్, వీరయ్య గౌడ్, శ్రీకాంత్ ,సంపత్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారి, సిబ్బంది నిర్లక్ష్యం విడాలి

**– సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(ప్రజా జ్యోతి) :** నిన్న కురిసిన వర్షానికి రింగ్ బస్తి,సిసల బస్తి లో అనేక గృహలో విద్యుత్తు సరఫరాకు అంతరాయము కలిగిందని,నిన్న సాయంత్రమే సమాచారం ఇచ్చినపటికి ఇంత వరకు పట్టించుకోకపోవడం, ప్రజలు స్టేషన్‌కు వస్తే వాళ్ళతో అమర్యాదగా మాట్లాడటం, ఇదే విషయాన్నీ ఏఈ తెలియచేస్తే వారితో కూడా సిబ్బంది ప్రసాద్ దురుసుగా మాట్లాడటం వారికీ ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యం తెలియచేస్తుందని అలాంటి సిబ్బందిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు.మధ్యాహ్నం 12:30 కావస్తున్న ఏఈ కార్యాలయానికి రాకపోవడం, సిబ్బంది ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అనేది తెలియకపోవడం గమనారం అని, యదా రాజా తధా ప్రజా, అధికారి, సిబ్బంది పనిచేస్తున్నారని, ఇప్పటికైనా పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో ఇక్కడి నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,మండల్ కౌన్సిల్ సభ్యులు బాబు, ఇమామ్, జంబూ రాంరెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్‌లోని వారి స్వగృహంలో రాగం వారి కుటుంబ సమేతంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని విశేషమైన పుష్పలంకరణతో, పండిత శ్రేష్ఠులతో సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రత వేడుకలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను స్వీకరించి వరలక్ష్మీ మాత కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరిపై శ్రీ వరలక్ష్మి అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి శ్రీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్,చందానగర్ సీఐ విజయ్,ఆనంద్,మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్,బస్వరాజ్, రాగం వారి కుటుంబ సభ్యులు,పలువురు ముఖ్య నాయకులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– హిమాయత్ సాగర్ చెరువు నాలుగు గేట్లను ఎత్తిన**

**– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**





**కలెక్టరేట్, మహేశ్వరం, ఆగస్టు 08, (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండేందుకు సంబంధిత అధికారులు వారి బృందాలతో సిద్ధంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండలంలోని హిమాయత్ సాగర్ చెరువు నాలుగు గేట్లను ఎత్తిన సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గేట్లను, చెరువులోని నీటి సామర్థ్యాని పరిశీలించారు. నాలుగు గేట్లను వదిలి దిగువకు నీటిని వదిలినందున పరివాహక ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితిలను ఎప్పటికప్పుడు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సామాజిక మాధ్యమాలలో అవగాహన కల్పించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని, అక్కడ అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురువారం రాత్రి శేరిలింగంపల్లి, షాద్ నగర్, మరికొన్ని ప్రాంతాల్లో 7 నుంచి 10 సెంటి మీటర్ల వర్ష పాతం నమోదు అయినందున, దీనిపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, జిల్లా మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున జిల్లా యంత్రాంగం కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉన్నదని ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

**– తెలిపిన నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీతకి రూ. 1,00116/–ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– ఫైనల్ శిబిర నివేదిక – ఫైర్ ప్లేస్ ఉన్నత లక్ష్యాలకు మార్గ నిర్దేశం చూపును.

– కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో "బాయ్స్ ఫర్ చేంజ్–పర్ ప్లేస్" పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది.

– ప్రధానోపాధ్యాయులు బసప్ప



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 08 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ వారు, ఆగస్ట్ 7, 2025 బాలికల సాధికారతపై దృష్టి పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వాయిస్ 4 గర్ల్స్,ఇప్పుడు బాలుర కోసం కూడా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ, జీవన నైపుణ్యాలు మరియు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప అన్నారు. ఈ క్రమంలో కొత్తపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో "బాయ్స్ ఫర్ చేంజ్–పర్ ప్లేస్ పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది. వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే కాదు, బాలురలోనూ తలెత్తాలి.బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు పురుషులుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం బాలుర కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందారు.ఈసారి కోత్తపల్లి పాఠశాలలో జరుగుతున్న శిబిరానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ ఓంకార్ మినియార్ సమర్థవంతంగా నాయకత్వం వహించగా,ఐదుగురు కౌన్సిలర్లు మోహన్ కృష్ణ,రాహుల్ యెల,ఈ. జోగేశ్వర్,శివ శంకర్,షేక్ అర్షద్ చురుకుగా పాల్గొంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప శిబిరానికి మార్గనిర్దేశనం చేసి,ప్రోత్సాహం అందిస్తున్నారు.విద్యార్థులకు లింగ సమానత,మానసిక ఆరోగ్యం, సంబంధాలు,హక్కులు,టి బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చలు, సమూహ చటువాట్లు మరియు ఆటల ద్వారా శిక్షణగా ఇవ్వబడుతోంది.ప్రతి రోజూ విద్యార్థులు ఎనర్జైజర్ ఆటలతో ప్రారంభించి, అనుభవాలను పంచుకునే సెషన్లు మరియు ఆలోచనను ఉద్రేకపరచే చర్చల్లో పాల్గొంటున్నారు.ఈ క్రియాకలాపాలు బాలురలో స్వీయ అవగాహన పెంపొందించడమే కాకుండా సమానత్వంపై దృక్పథాన్ని నిర్మించడంలో సహాయపడుతున్నాయి. వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిస్ అనుషా భరద్వాజ్ ఇలా వ్యాఖ్యానించారు. బాలురూ వాయిస్ శిబిరాల్లో పాల్గొన్నప్పటి నుంచి తమ చుట్టూ ఉన్న లింగ వివక్షను ప్రశ్నించడం మొదలుపెట్టారు. అబ్బాయిలు ఏడవకూడదు,అమ్మాయిలు వంటింట్లో ఉండాలి' వంటి రుఢీబద్ధమైన అభిప్రాయాలను తిరస్కరిస్తున్నారు.ఈ మార్పు చూడడం గర్వకారణం." శిబిరం ముగింపు కార్యక్రమంలో, విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను సృజనాత్మక ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శిస్తారు. అనంతరం వారందరికి ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయబడతాయి. ఈ విధంగా, వారు లింగ సమానత కోసం పోరాడే యువ అంబాసిడర్లుగా ఎదిగే దిశగా ముందడుగు వేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

## ఐసిఎఐ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ - 2025 ప్రారంభం




- సైబర్ భద్రతతో కూడిన ఆర్థిక భవిష్యత్తుకి కొత్త ప్రమాణాలు
- డిజిటల్ ఫైనాన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న ఐసిఎఐ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థ హైదరాబాద్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ – 2025 ఫోర్టిఫైయింగ్ ఫైనాన్స్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ & డిజిటల్ ట్రస్ట్ అనే రెండు రోజుల సమ్మిట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ సమ్మిట్‌ను ఐసిఎఐ యొక్క డిజిటల్ అకౌంటింగ్ అండ్ అష్యూరెన్స్ బోర్డు, ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహకారంతో, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ, రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల ఈవెంట్‌లో దేశం నలుమూలల నుంచి వచ్చిన 1500కి పైగా చార్టర్డ్ అకౌంటెంట్లు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, ఫైనాన్స్ మరియు టెక్నాలజీ నిపుణులు పాల్గొంటున్నారు. టెక్నాలజీకి అనుగుణంగా కాంప్లయన్స్, డేటా గవర్నెన్స్, డిజిటల్ ట్రస్ట్, ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఐసి ఎఐ అధ్యక్షుడు సి.ఏ.చరణ్‌జోత్ సింగ్ నందా, ఉపాధ్యక్షుడు సిఏ. ప్రసన్న కుమార్ డి.,డిఎఎబి చైర్మన్ సి.ఏ.దయానివాస్ శర్మ, ఉపచైర్మన్ సిఏ.అర్పిత్ జగదీష్ కాబ్రా తదితరులు ప్రారంభించారు. డిజిటల్ భద్రతపై ఐసిఎఐ దృష్టిని వివరిస్తూ, అధ్యక్షుడు సిఏ. చరణ్‌జోత్ సింగ్ నందా మాట్లాడుతూ ...ఈ ఎక్స్ డి ఎక్స్ ఫైనాన్స్ సమ్మిట్ ఐసిఎఐ భవిష్యత్ దిశగా తీసుకుంటున్న కీలక అడుగుగా నిలుస్తోంది. మేమే 2020లోనే రిమోట్ ఆడిటింగ్‌పై మార్గదర్శకాలను విడుదల చేసిన తొలి అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థ. అంతేగాక, ఫోరెన్సిక్ అకౌంటింగ్ %ఇ% ఇన్వెస్టిగేషన్ కోసం 23 ప్రామాణిక నిబంధనలను రూపొందించడంలో ఐ సిఎఐ కీలక పాత్ర పోషించింది. సిఏ. ప్రసన్న కుమార్ డి.,ఐసిఎఐ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ...డిజిటల్ మార్పు అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఐసిఎఐ దీన్ని సమర్థంగా ముందుకు తీసుకుపోతూ, త్వరలోనే పూర్తిగా డిజిటల్ ఐసిఎఐ గా మారే దిశగా పయనిస్తోంది. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయి. మన వ్యక్తిగత డేటా అభిరుచులు, ప్రవర్తనలు ఇంటర్నెట్‌లో సులభంగా లభ్యమవుతుండటం వల్ల, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం కీలకం అవుతోంది. ఈ ఫోరమ్ ఇలాంటి కీలక అంశాలపై పరిశ్రమ నిపుణుల చర్చలకు వేదికగా నిలుస్తోంది. ఇప్పటివరకు 14,000 మందికి పైగా ఫోరెన్సిక్ ప్రొఫెషనల్స్‌కు ఐసిఎఐ శిక్షణ ఇచ్చింది. 35,000 మందికి పైగా ఐసిఎ కోర్సును పూర్తిచేశారు.త్వరలో ఐసిఎఐ డిఐఎస్ఎ డిఐఎస్ఎ 4.0 డిఐస్ ఎ ఓ కోర్సులను డిపిడిపి చట్టం సైబర్ సెక్యూరిటీ ప్రాక్టీసులకు అనుగుణంగా విడుదల చేయనుంది. ఈ డి ఎక్స్ సమ్మిట్ ఐసిఎఐ యొక్క సురక్షిత, పారదర్శకతగల, మోసాల నుండి రక్షణ కలిగిన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

## హయత్ నగర్ పోలీసులకు రాఖీ కట్టిన సైరస్ ది రైసింగ్ స్కూల్ విద్యార్థులు


**ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్కూల్ విద్యార్థులను ఆశీర్వదించిన ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ఎస్ ఎన్ ఆర్ కళా కన్వెన్షన్ ప్రక్కనగల సైరస్ ది రైజింగ్ స్కూల్ కు చెందిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న స్కూల్ విద్యార్థినీలు సైరస్ ది రైజింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి.సాయి లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు స్కూల్ సిబ్బందితో కలిసి చేరుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్‌తో పాటుగా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, అడ్మిన్ ఎస్ఐ నరసింహ, ఎస్సైలు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అరుణ్ కుమార్, రాజేష్, స్టేషన్ సిబ్బందికి స్కూల్ విద్యార్థినీలు రాఖీ కట్టి పోలీసుల ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి విద్యార్థిని విద్యాభ్యాసంలో ప్రతిభను కనబరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాల న్నారు. గొప్ప గొప్ప చదువులు చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బోధించిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఇక్కడకు వచ్చిన విద్యార్థి నిలు భవిష్యత్తులో ఒక లాయర్, ఇంజనీర్, డాక్టర్, పోలీసు, లేదా రాజకీయ, సినీ రంగాల్లో రాణించే అవకాశం లేకపోలేదు అన్నారు. చిన్నారులు పోలీస్ స్టేషన్‌కు విచ్చేసి తనతో పాటుగా తమ సిబ్బందికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందుకోవడం ఆత్మసంతృప్తి నిచ్చిందన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సైరస్ ది రైజింగ్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన విద్యార్థినీ విద్యార్థులకు పోలీసు వ్యవస్థపై ఒక మంచి అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైరస్ ది రైజింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెసోనెన్స్, టాగ్‌హైవ్ 'రెసో-స్మార్ట్' ప్రారంభం




– స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ లక్ష్యం

– ఇరవై వేల మంది విద్యార్థులకు లబ్ధి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** జేఈఈ, నీట్ కోచింగ్‌లో అగ్రగామి రెసోనెన్స్, శామ్‌సంగ్ మద్దతు ఉన్న ఎడ్‌టెక్ కంపెనీ టాగ్‌హైవ్ తో కలిసి స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ కోసం 'రెసో – స్మార్ట్'ను ప్రారంభించింది. ఇది కృత్రిమ మేధ ఆధారిత లెర్నింగ్ ప్రోగ్రాం.ఈ మేరకు సోమాజీగూడలోని హోటల్ మెర్క్యూరీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో ఇది ఒక ముందడుగు అన్నారు. కృత్రిమ మేధ తరగతి గదుల్లో నేర్పే విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుందన్నారు. విద్యా రంగంలో సాంకేతిక విప్లవం అనవచ్చన్నారు. రెసో–స్మార్ట్ కేవలం సాంకేతికత మాత్రమే కాదని,ఇది విద్యార్థుల అధ్యయన విధానంలో ఒక సంపూర్ణ మార్పునకు నాంది అన్నారు.ప్రతి తరగతి గదిలో అడాప్టివ్ లెర్నింగ్‌ను తీసుకు రావడానికి రూపొందించామన్నారు. ఇది రెసోనెన్స్ విద్యా నైపుణ్యం, టాగ్‌హైవ్ కృత్రిమ మేధ సాంకేతికతతో విద్యార్థులకు అనుకూలంగా డేటా ఆధారిత విద్యా వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రెసోనెన్స్ తరగతి గదులలో సమగ్రంగా చేర్చనున్నామని తెలిపారు. జేఈఈ, నీట్ అభ్యర్థుల లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉండనుందన్నారు. విద్యార్థులు మేధస్సుతో కూడిన అభ్యాస పద్ధతులకు చేరువవుతారన్నారు. ఇది వారి భావనాత్మక అవగాహనను మెరుగుపరచడం, ప్రదర్శనను మెరుగుపరచడం, పరీక్షలకు సిద్ధంగా ఉండేలా చేయడం వంటి ప్రయోజనాలను కలిగించనుందని వివరించారు. ఇన్నేళ్లుగా రెసోనెన్స్‌లో వినూత్నత ఆధారిత విద్యను నమ్ముతూ ముందుకు సాగుతున్నామన్నారు. టాగ్‌హైవ్ కలిసి రెసో–స్మార్ట్‌ను అందుబాటులోకి తేవడం ద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, ప్రభావవంతమైన విద్యను అందించాలన్న మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకు వెళుతుందన్నారు. కృత్రిమ మేధ అందించే తక్షణ విశ్లేషణలు, తెలివైన అభిప్రాయాలతో మా విద్యార్థులు విద్యలో అత్యుత్తమత సాధనకు మరింత సిద్ధంగా మారతారన్న విశ్వాసం ఉందన్నారు. ఈ సందర్భంగా టాగ్‌హైవ్ వ్యవస్థాపకులు, సీఈఓ పంకజ్ అగర్వాల్ మాట్లాడుతూ యువ విద్యార్థుల చేతుల్లో ఆధునిక కృత్రిమ మేధ సాధనాలు పెట్టేందుకు రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్లతో చేతులు కలపడం గర్వంగా ఉందన్నారు. టాగ్‌హైవ్ రూపొందించిన కృత్రిమ మేధ పరిష్కారాలు విద్యను మరింత సమగ్రంగా, అనుకూలంగా, ఫలితాల దిశగా నడిపేలా ఉంటాయన్నారు. రెసో–స్మార్ట్ ద్వారా భవిష్యత్ విద్యను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. కృత్రిమ మేధ ఆధారిత కన్సాలిడేషన్ విద్యార్థులు సుదీర్ఘ కాలం గుర్తుంచుకునేలా అల్గోరిథంలతో రూపొందిన స్మార్ట్ టూల్స రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ గురించి ఇంజినీరింగ్, వైద్య విద్యలో భవిష్యత్తు నాయకులను తయారు చేసే లక్ష్యంతో రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్థాపించబడ్డాయి. ఐఐటీ–జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయడంలో అత్యుత్తమ ప్రతిభను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంది. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యా రంగంలో విశ్వసనీయతకు ప్రతీకగా మారింది. వేలాదిమంది ఆశావాహులను తమ లక్ష్యాల వైపు నడిపిస్తూ.. వారి కెరీర్ విజయానికి బలమైన బాటలు వేస్తుంది.సాంకేతికతతో రూపొందించిన, పరిశీలించిన పాఠ్య ప్రణాళికతో రెసోనెన్స్ విద్యార్థులకు విద్య అభ్యాసాన్ని, వ్యక్తిగత మార్గనిర్దేశాన్ని సమన్వయం చేస్తుంది.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎంపిడిఒ యం.ఏ కరీం






**పరిగి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల క్యాంపస్‌ను ఎంపిడిఒ యం.ఏ కరీం శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా హాస్టల్ ప్రాంగణాన్ని, డైనింగ్ హాల్, కిచెన్, వెజిటబుల్ రూమ్, ప్రొవిజన్స్ రూమ్, శానిటేషన్ అలాగే వాష్ ఏరియాతో సహా పరిశీలించారు. వంటగది శుభ్రంగా ఉండాలని చెప్పారు. డైనింగ్‌ను తనిఖీ చేసి డైనింగ్ సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఎంపిడిఒ అన్నారు. అనంతరం ఎంపిడిఒ విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భనలో పాఠశాల డిప్యూటీ వార్డెన్ ముఖీమ్, టిజిటి (హిందీ) మోయిజ్, పిజిటి (సోషల్) అక్బర్ తోపాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ సమద్ పాష పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అందించారు

**గ్రామపంచాయతీ సెక్రటరీ సురేందర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 08 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సురేందర్, లింగన్నపల్లి గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్, కొత్తపల్లి తాండ గ్రామ సెక్రెటరీ పిరోజీ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషక ఆహారం వేడిగా ఉన్న భోజనం సురక్షితమైన మంచినీటిని అందించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బందికి సూచించారు.పాఠశాలలో అధికంగా విద్యార్థులు ఉండటంతో సీజనల్ వ్యాధులకు గురికాకుండా పాఠశాల ఆవరణ చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్న సిబ్బందికి తెలియజేశారు. విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సెక్రటరీ సురేందర్,ఫీల్డ్ అసిస్టెంట్,అశ్విని నాయక్, కారోబార్ లక్ష్మణ్,లింగన్న పల్లి లాలు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది.

## శానిటేషన్ కార్మికులకు కిట్లు అందజేసిన వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజా జ్యోతి) :** శానిటేషన్ కార్మికులు మన నగర జీవన వ్యవస్థలో ప్రశంసలే కుండా సేవ చేసే వీరులు వారి కృషితోనే మన నగరం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండగలుగుతోంది అని గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, డివిజన్ నాయకులుతో కలిసి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్‌లోని మాధాపూర్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి శానిటేషన్ కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. నగర శుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణలో శానిటేషన్ కార్మికులు అందిస్తున్న అమూల్య సేవలను గుర్తించి,ఈ కార్యక్రమం నిర్వహించబడిం దని అన్నారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ:వారి కృషిని గుర్తించి, అవసరమైన మద్దతును అందించడం మన బాధ్యత అని."ఫ్రంట్‌లైన్ కార్మికుల సంక్షేమం,గౌరవం హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని భవిష్యత్తులో కూడా వారి పక్షాన నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కిట్లలో అత్యవసర రక్షణ పరికరాలు, పారిశుద్ధ్యవస్తువులు, గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్లు ఉన్నాయని, ఇవి కార్మికుల ఆరోగ్య భద్రత కోసం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, నాయకులు మహేష్ ముదిరాజ్, అంజాద్, సురేష్, సర్దార్, శంకర్ గౌడ్, ప్రేమ్, మహిళల నాయకులు అనిత, శ్రీజ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రవి కుమార్, సానిటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ఆర్పి శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది సంతోష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతి.. ఘనంగా నివాళులు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సుపుత్రుడు, నిరంకుశ పాలనను ఎదిరించిన బహుజన యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని శుక్రవారం రాయదుర్గంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ వేడుకలను గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ ముదిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ...స్వాతంత్ర సమరయోధుల చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉంది. నిజాం దమన విధానాలను ఎదిరించి, సామాన్యుల హక్కుల కోసం పోరాడిన ఆయన్ను ప్రజలు తెలంగాణ రాబిన్ హుడ్‌గా గుర్తుంచుకుంటారు అని తెలిపారు. తనదైన శైలిలో స్వయం పాలనను ఏర్పాటు చేసి, బహుజన రాజ్యాన్ని స్వప్నంగా మలిచిన సాయన్న మార్గం యువతకు ఆదర్శంగా నిలవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన నేతలు సదల నరేందర్, నీలం నరేందర్, నీలం సురేందర్, నరిగెల ప్రభాకర్, గనుగు దయాకర్,నిరుడు దేవేందర్, నిరుడు సురేష్, నీరుడి శంకర్, గోరెంక శ్రీశైలం, పెండ్యాల నర్సింగ్ రావు,లింగంపల్లి మల్లేష్, ఇండ్ల జగదీశ్, నీరుడి నవీన్, ఇండ్ల నవీన్, లింగంపల్లి కాశీవిశ్వనాథ్, మేకల వెంకటేష్, మేకల నర్సింగ్, మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి)



వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి వెలమ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవ ఆహ్వాన కరపత్రాన్ని జగిత్యాల క్యాంప్ కార్యాలయం లో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

## జగిత్యాల లో 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు

జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి)

జగిత్యాల మోతే పార్టీ కార్యాలయం లో జగిత్యాల పట్టణం రూరల్ ,అర్బన్ మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 36 లక్షల 66వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ సేవ ద్వారానే రాజకీయాలలో గుర్తింపు.ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల కు మెడికల్ కాలేజ్ మంజూరు చేసుకొని రాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల కు తీసుకువచ్చాం . తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు చేశారు.20కోట్ల నిధులు మెడికల్ కాలేజ్ అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంజూరు చేశారు.జగిత్యాల లో 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేశారు ముఖ్య మంత్రి ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు.కొత్త రేషన్ కార్డులు మంజూరు తో ప్రజలకు ఆహార భద్రత,సంక్షేమ పథకాలు అందుతాయి.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో సొంతింటి



కల సాకారం కానుంది.నూకపల్లి లో అసంపూర్తి గా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు మంజూరు తో నిరుపేదలకు లబ్ధి చేకూరుతుంది.అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాలి.అభివృద్ధికి అడ్డు పడితే ప్రజలు క్షమించరు.రోగం వచ్చాక చికిత్స కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అన్నారు ఎమ్మెల్యే.సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం అన్నారు ఎమ్మెల్యే. మత్తుపదార్థాల నియంత్రణ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.మత్తుపదార్థాల వాడకం లో పిల్లల ప్రవర్తన విషయంలో తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలి.

## చాకుంటలో “విద్యుత్ శాఖ- పొలం బాట”

చొప్పదండి, ఆగస్టు8(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం చాకుంటలో శుక్రవారం "విద్యుత్ శాఖ పొలం బాట" కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ వినియోగంపై



రైతులకు తగిన అవగాహన కల్పించారు. విద్యుత్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ల బిగింపు తదితర అంశాలపై వివరించారు. రైతులు గాని వినియోగదారులు గాని తమ విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1912 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ చంద్రయ్య, విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

చొప్పదండి, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):

చొప్పదండి గ్రేన్ మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్( 2025-2027) సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రాత్రి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో నిర్వహించారు. ఎన్నికల అధికారి సూర ఆనందం నూతన



కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా కొల్లూరి ఆనందం, ఉపాధ్యక్షులు గా మాడూరి శ్రీనివాస్,యాంసాని సాంబమూర్తి, కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్) కోశాధికారి గా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి గా సూర రమేష్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అనంతరం కార్యవర్గం ను సభ్యులు అభినందించారు... ఈ కార్యక్రమంలో నలుమాచు కాశీనాథం, తొడుపునూరి లక్ష్మయ్య, పెద్ది లక్ష్మీకాంతం, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్,కాసం శ్రీనివాస్,ఆవునూరి సత్యనారాయణ, బొల్లం లక్ష్మీ కాంతం,తొడుపునూరి వినాయక రాజు,పెద్ది మురళీ కృష్ణ, కొల్లూరి జితేందర్,పెద్ది గోపికృష్ణ , కటకం సాయిరాం, రాపాల మహేందర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవ్వు నిండిన ముఖాలు – కన్నీరు దాచిన హృదయాలు!

**అధ్యక్షులు - అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా,కోశాధికారి ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్. ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డుగ్రహీత.**

జగిత్యాల, ఆగస్ట్ 08,ప్రజాజ్యోతి:

మనిషి హృదయం అనేది భావోద్వేగాల సముద్రం. ఏదో ఒక మూలను ఆనందపు అలలు తాకుతూనవ్వులనువిరబూయగలగుతాయిబీ మరొక మూలను బాధ అనే భూతం మౌనంగా కుదిపేస్తూ కన్నీటిని రప్పిస్తుంది. “నవ్వుతున్నప్పుడు నీళ్లు తాగలేము %-% బాధ కలిగినప్పుడు కన్నీళ్లు ఆపలేము” అనే సత్యాన్ని మనం మన జీవిత ప్రయాణంలో అనేకసార్లు అనుభవిస్తూనే ఉంటాం.ఒక్క క్షణం కూడా ఆపకుండా నవ్వించే పరిస్థితిలో నీళ్లు తాగాలంటే శ్రమపడాల్సిందే. అలాగే బాధ ఎంత గాఢంగా ఉంటే, ఆ కన్నీటిని ఆపాలని తపించినా, మనసు వినదు. ఇది భావోద్వేగాల సహజ గమనము, మనిషిగా మన పరిమితుల గుర్తింపు.నవ్వే సందర్భాలు తక్కువైనా %-% వాటి వెనుక వున్న ఉల్లాసం అధికమైనది. కానీ కన్నీటి వెనుక వున్న అనుభవం మాత్రం పదులుగా నిలిచే రకమైనది. జీవితంలో ఎదురయ్యే ఓటములు, వేరువేరు కావాల్సిన బంధాలు, నెరవేరని కలలు %-% ఇవన్నీ కన్నీటి రూపంలో వెలువడతాయి. అదే ఆనందం ఆహ్వానించే విజయాలు, స్నేహితుల మధ్య నవ్వులు, కుటుంబంలో చిలిపి క్షణాలు మనలోని ఉల్లాసాన్ని మెరిపిస్తాయి. సనాతన ధర్మం అనుసరించి మనసు శుద్ధికి కన్నీటి తడే మౌలికమైన మార్గం. కృష్ణుడు బాల్యంలో తన లీలల్తో నవ్వుల అటలతో ఆత్మారాముడిగా వెలుగుతున్నాడు. కానీ భాగవతంలో, గీతా సందేశం ఇచ్చినప్పుడు ఆయన ముఖంపై ఉన్న విషాదపు స్పందన మానవ బాధను అర్థం చేసుకున్న దివ్య భావం. బైబిల్ లో చెప్పిన విధంగా %-% “కన్నీళ్లతో విత్తినవారు ఆనందగీతాలతో కోతలు చేపడతారు.” అదే విధంగా కురాన్ లోనూ, బాధను భగవంతుడికి చేరే మార్గంగా చెప్పడం, ఆ కష్టకాలాలను మానవుడికి ధైర్యం కలిగించే పాఠాలుగా వివరించడం కనిపిస్తుంది. ప్రపంచం మొత్తం నవ్వే ముఖాల కోసం కాంక్షిస్తుంది. కానీ కన్నీటి వెనక ఉన్న వేదనను అర్థం చేసుకోవాలనుకునే మనసులు లేవు. ఓ తల్లి కన్నీటితో బిడ్డను ప్రపంచంలోకి తేవగలదు. ఓ తండ్రి నవ్వుతూ బిడ్డ విజయానికి ఆధారం అవుతాడు. ప్రేమ, అనుబంధం, ఆత్మబంధం %-% ఇవన్నీ మౌనంగా కన్నీళ్లతో, వెలుగుగా నవ్వులతో కలిసి ఉండే శక్తులు. నేటి కాలంలో మనం బయట చూపే నవ్వులు నిజంగా మనం అనుభవిస్తున్నవి కావు. అందులో చాలావరకు బాధను కప్పిపుచ్చే ముసుగే ఉంటుంది. సోషల్ మీడియాలో మెరిసే ముఖాల వెనక కన్నీటి వైపు ఎవరూ చూడరు. ఇదే మానవ సంబంధాల మధ్య నిజాయితీ



లేకపోవడానికి ఒక ప్రధాన కారణం. కన్నీరు బలహీనత కాదు %-% అది ఒక ఆత్మీయ విముక్తి. మన మనస్సులో పేరుకున్న మౌన బాధను బయటకు తెచ్చే ఉపశమన మార్గం. ఏడవడంలో అపరాధభావం లేదు %-% అణచివేయడంలో ఉంది. నవ్వే క్షణం మన వ్యక్తిత్వాన్ని వెలిగించగలిగితే, ఏడ్చే క్షణం మన మనసును శుద్ధి చేస్తుంది. విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు, మహిళలు %-% ప్రతి ఒక్కరు బాధను ఎక్కడో మోస్తూనే ఉన్నారు. కానీ నవ్వే ముఖంతో ముందుకెళుతున్నారు. ఈ ‘బయట నవ్వు %-% లోపల కన్నీరు’ అనే జీవిత నాటకం నిత్యం నడుస్తూనే ఉంది. దీనిలో అసలు ధైర్యవంతుడు ఎవరంటే %-% బాధను ఒప్పుకుని, దానిపై నవ్వగలిగినవాడే! మన పాఠశాలలు, కుటుంబాలు, సమాజం %-% ఇవన్నీ పిల్లలకు నేర్పించాల్సింది ఒక్కటే %-% “బాధను దాచొద్దు %-% వ్యక్తపరచు. నవ్వును నటించొద్దు %-% మనస్ఫూర్తిగా పంచు!” జీవితం అనేది రెండు రెక్కలతో పయనించే ఒక పక్షి లాంటిది. ఒకటి నవ్వు %-% ఇంకొకటి కన్నీరు. ఒక్కటి లేకుండా మరొకటి పూర్తి కాదు. దశాబ్దాలుగా చెప్పేలా %-% %నవ్వు వెలుగైతే %-% కన్నీరు నీడ, నవ్వు మేఘాల పాటైతే %-% కన్నీరు దివ్య నీరు. ఈ రెండూ మనిషిత్వానికి పరిపూర్ణత తీసుకురావాలి!

## విద్యార్థి నాయకత్వానికి నూతన బాటలు - జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకార వేడుక

జగిత్యాల టౌన్,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ %-% ఐఐటి అకాడమీ, జగిత్యాల లో 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు స్కూల్ ఫ్లాగ్ హోస్ట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం ముందు నడవడం కాదు, అందరిని కలుపుకొని విజయానికి నడిపించడం, నిజమైన నాయకుడు వినయం, సేవా భావం, క్రమశిక్షణ, నిజాయితీ, సహనుభూతి కలిగిన వాడవుతాడని అన్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన విద్యార్థులను మార్చ్ పాస్ట్ తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చీఫ్ ప్రిఫెక్ట్ గా వర్షిని, జయ్యాన్‌బీ డిప్యూటీ చీఫ్ ప్రిఫెక్ట్ గా హర్షిణి, సఫ్వాన్‌బీ డిసిప్లిన్ సెక్రటరీ గా రిత్విక్, కుశాలలీ స్పోర్ట్స్ సెక్రటరీ గా నవదీప్ తేజ, లాస్యకల్చరల్ సెక్రెటరీ గా రామ్ చరణ్, సహస్రబీ ప్రేయర్ కోఆర్డినేటర్ గా ఖిజర్ అలీ, రోషిని ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మండలి సభ్యులు పాఠశాల లో సహ విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవడం, సమయపాలన పాటించడం, సమస్యల





పరిష్కారానికి సృజనాత్మక ఆలోచనలు వినియోగించడం, సాంస్కృతిక, క్రీడా, విద్యా కార్యక్రమాలను విజయవంతం చేయడం, అందరితో స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించడం, నిజాయితీ బాధ్యతతో పదవిని నిర్వర్తించడం వంటి సంకల్పాలను వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యార్థుల ప్రేరణాత్మక ప్రసంగాలు,ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల యాజమాన్యం ఈ వేడుక విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపింది.అదే విధంగా ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమ్యాటిక్స్ ఒలింపియాడ్ లో అద్భుత ప్రదర్శన గాను బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డ్ జాతీయ స్థాయిలో గోల్డెన్ స్కూల్ గా నిలిచినందుకు మెమెంటోని అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు,అజిత ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగ సాయన్న జయంతి

చొప్పదండి, ఆగస్టు8( ప్రజా జ్యోతి):

చొప్పదండి మండల కేంద్రంలో పండగ సాయన్న జయంతిని పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమంలో సంఘం నాయకులు గనవేని లచ్చయ్య, పిట్టల భూమయ్య, బీనవేని మల్లేశం,నూనె శేఖర్,పిట్టల సంపత్,పిట్టల తిరుపతి, కీర్తి రాజు,,పిట్టల కనకయ్య,పిట్టల శ్రీకర్, బీనవేని అజయ్,పిట్టల శ్రీనివాస్,పిట్టల జగదీష్, బీనవేని వేణు,పిట్టల మల్లేశం,నెవూరి సత్తయ్య,పిట్టల దేవయ్య, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు

చొప్పదండి, ఆగస్టు 8(ప్రజా జ్యోతి):

అన్నా చెల్లెళ్ళ, అక్కా తమ్ముళ్ళ అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండి స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, ఆర్నకొండ గ్రామ మహిళా అధ్యక్షురాలు గర్శకుర్తి సునీత ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



నిజనపురం చందు,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మునిగాల చంద గౌడ్,నేరుమట్ల మల్లేశం, కళ్లెం రవీందర్ రెడ్డి, పెరుమండ్ల రవీందర్ గౌడ్, జాతకోండ ఒద్దయ్య,ఒక్కుల అనిల్ కుమార్,ఒక్కుల జనార్దన్,పెరుకా శ్రీనివాస్,బందారి రాజేష్, ఎం డి.రజాక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆర్థిక సాధికారత

**శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి)

మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే వారి ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందని, అందువల్ల ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముందుగా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు.అనంతరం సభలో పలువురు మహిళలు “శుక్రవారం సభ” నిర్వహణ పట్ల తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ అన్నారం గ్రామ మహిళల్లో ఎంతో చైతన్యం నింపిందని, వారి ఉపన్యాసం ద్వారా ఈ విషయం తెలుస్తుందని అన్నారు. మిగతా గ్రామ మహిళలకు అన్నారం మహిళలు ఆదర్శనీయమని తెలిపారు. మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి అభివృద్ధి, తద్వారా కుటుంబం, గ్రామ అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధ్యమని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నారంలో 1544 మంది మహిళలకు గాను 1200 మంది ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకోవడం సంతోషదాయకమని చెప్పారు. మిగిలిన వారు కూడా ఈ సదుపాయం వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో బరువు తక్కువగా ఉన్న శిశువులు 14 మంది ఉన్నారని, వారి పట్ల అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి సాధారణ బరువు తీసుకువచ్చేలా చూడాలని అన్నారు. అంగన్వాడీల్లో ఎంతో బలవర్ధకమైన ఆహారం అందుతుందని, అందువల్ల గర్భిణీలకు,



బాలింతలకు, పిల్లలకు ఇచ్చే ఆహారం స్వీకరించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడుస్తున్న అంగన్వాడీల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.అనంతరం పలువురు గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 08,(ప్రజాజ్యోతి)

నగరంలోని కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులను సూచించారు.ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.



## దుమాల గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి)

డాక్టర్ సారియా ఆధ్వర్యంలో దుమాల గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 63 మంది విద్యార్థులను వైద్యులు పరీక్షించారు. వారిలో నలుగురికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కొంతమంది విద్యార్థుల నుండి రక్తపూతన నమూనాలు సేకరించి, ఆర్డీటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల ఫలితాల ప్రకారం, కలుషిత ఆహారం మరియు నీటి కారణంగా కాకుండా, ఇది వైరల్ జ్వరం అని నిర్ధారించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే, క్లోరినేషన్ చేసిన సురక్షిత నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సారియా తో పాటు సూపర్వైజర్ శ్రీమతి పద్మజ, ఎమ్ఎల్‌హెచ్‌పి శిల్పా, హెల్త్ అసిస్టెంట్ బాబు, మరియు ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ రాకుండా నైలాన్ తాడునే వాడాలి... ఏ.డి.ఈ ప్రసాద్ బాబు.

### కాకర్లపల్లి లో ఎలక్ట్రిక్ షాక్ పై అవగాహన.

సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).

కరెంట్ షాక్ రాకుండా బట్టలు ఆరేసుకునేందుకు నైలాన్ తాడును మాత్రమే వాడాలని ట్రాన్స్ కో ఏ.డి.ఈ ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ పై గ్రామస్తులకు ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టలు ఆరేసుకునేందుకు, ఇంకా ఏ పని నిమిత్తం అయినా నైలాన్ తాడును మాత్రమే వాడాలని, ఐరన్ వాడితే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని, దాని వలన ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని గ్రామస్తులందరికీ తెలియజేశారు. ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఐరన్ తీగను వాడొద్దని సూచించారు. ఒక ఇంటిలో వారే స్వయంగా నైలాన్ తాడును తీసుకువెళ్లి బట్టలు ఆరేసుకునేందుకు ఇంట్లో కట్టి చూపించారు. నైలాన్ తాడు వలన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలు జరగవని, కరెంటు షాక్ లపై అవగాహన కల్పించారు. కరెంటు వైర్లు ఏమైనా డామేజ్ అయినా, తొందరపడి ముట్టుకోవద్దని, ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, కరెంటు విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దు అని, మనం తీసుకునే జాగ్రత్తలతో ప్రాణాలను నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, జూనియర్ లైన్ మెన్ చంద్రశేఖర్ గ్రామస్తులు ఉన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).

వేంసూర్ మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన బోళ్ల చెన్నారావు, నాగమణి కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,కల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆగస్టు 12న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో హోమ్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 12న మంగళవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ ప్రభుత్వ ఐటిఐ.,టేకులపల్లి ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో హోమ్ కేర్ లో హోమ్ కేర్ నర్సులు 30 ఖాళీలకు గాను జిడిఏ.,ఎంపిహెచ్ డబ్ల్యూ.,డిపిహెచ్ఎంఏ,జిఎన్ఎం అర్హత గల వారు,నర్సింగ్ సూపర్వైజర్ 2 ఖాళీలకు గాను జిఎన్ఎం.పీబిఎస్సి.,బీఎస్సీ,ఎంఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు,బయో మెడికల్ ఎగ్జిక్యూటివ్ 2 ఖాళీలకు గాను బీటెక్ బయో మెడికల్ అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 42 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 34 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు,విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
- **క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**
- **ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లా



ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు.ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని,మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు.ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని,డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.కళావతి బాయి,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం

- **బంధానికి రక్ష..!**
- **ఎన్నో పురాణ గాథలతో ముడిపడిన పండుగ**
- **అన్నదమ్ములు సుఖ సంతోషాలతో ఉండాలని చెప్పే విశిష్టత**
- **అక్క, చెల్లెల్లుకు అండగా ఉండేందుకు కట్టే రక్ష**
- **నేడు రక్షాబంధన్**
- **లి ఈ పండుగ విశిష్టత, చరిత్ర ఏంటంటే..!**

టేకులపల్లి, ఆగస్టు 07, ప్రజా జ్యోతి:
అన్నా చెల్లెలి అనుబంధం%ొ% జన్మజన్మలా సంబంధం%ొ% జాబిలమ్మకిది జన్మదినం%ొ% కోటి తారకల కోలాహలం%ొ%' అంటూ సోదర సోదరీమణుల బంధం గురించి గొప్పగా వర్ణించారు సినీ కవులు. మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని పెంపొందించేందుకు చేసుకునే అపూర్వ వేడుకే..రక్షా బంధన్. ఆ పండుగ విశిష్టత ఏంటో చూద్దాం..! అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగే...రక్షా బంధన్. సోదర సోదరీమణుల బాంధవ్యం కలకాలం నిలవాలని ఈ పండుగను చేసుకుంటారు. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ ఇది. దీనినే రాఖీ పండుగ, రాఖీ పౌర్ణమి అని..అదే విధంగా వివిధ ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. ఈ ఏడాది ఆగస్టు 09న ఈ రాఖీ పౌర్ణమి వచ్చింది.ప్రియమైన సోదరులకు ఏడాదంతా మంచి జరగాలని,సుఖ సంతోషాలతో జీవించాలని కోరకుంటూ అక్కాచెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీ కడుతారు. కొంతమంది తండ్రకులకు కూడా రాఖీ కడతారు. అనంతరం సోదరుడు తమ తమ అక్కాచెల్లెళ్లకు కానుకలు, బహుమతులు ఇస్తారు.అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.మతాలకు అతీతంగా రాఖీ పండుగను నిర్వహించుకుంటారు. ఎంతో దూరంలో ఉన్న అన్న లు, తమ్ముళ్లను కలిసేందుకు సోదరీమణులు పుట్టింటికి వెళ్తుంటారు. రాఖీ కట్టి తనకు ఎల్లవేళలా రక్షణగా ఉండాలని కోరుతారు. మేమున్నామంటూ సోదరులు అభయమిస్తుండటం ఈ పండుగ విశేషం. చీరలు, సారెలతో పాటు కానుకలు ఇస్తారు. విదేశాల్లో ఉన్నవారు సైతం కొరియర్



ద్వారా రాఖీ పంపుతారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్జ్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

రాఖీ కట్టే విధానం

రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెట్టవచ్చు.కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితి.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బద్నామి రక్ష మాచల మాచల" అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేయాలి.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.

ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

శ్రీ మహావిష్ణువు - బలిచక్రవర్తి

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. ప్రాచీన గాథ యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల" భావం- ఓ రక్షాబంధమా! మహాబలవంతుడూ, రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను.

మార్కెట్లో రకరకాలు రాఖీలు

సరికొత్త డిజైన్లతో రాఖీలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. గతంలో దారం తో చిన్న పువ్వులా ఉండే పత్తి రాఖీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఎన్నో రకాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.వెండి రాఖీలు, లాకెట్లు, రుద్రాక్ష, గంధం, తులసి, రాజస్థాన్ జరీ, ముంబాయి డోరీలు, గణపతి, లక్ష్మీదేవి, కృష్ణ, ఓం, స్వస్తిక్‌లతో కూడి న రాఖీలు, బ్రాస్‌లెట్స్ ఫ్యాన్సీ రకాలు, స్టోన్ రాఖీలు, అమెరికన్ డైమండ్స్, ఉలన్ పగడం, ముత్యం, నోట్లతో చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి. రాఖీల విక్రయాల కోసం వ్యాపారులు ప్రత్యేకస్టోర్లు ఏర్పాటుచేశారు. ఒక్కో రాఖీ విలువ రూ.1 నుంచి రూ.ఒక లక్ష వరకు ఉంటున్నాయి.

## చివరిపంట వరకు రైతులకు సాగునీరు అందిస్తాను... డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).

రైతులకు చివరి పంట పండేందుకు సాగునీరు రైతుకు అందిస్తానని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం బేతుపల్లి పంట కాలువలో పూడికను తీసే ప్రక్రియను మొదలుపెట్టారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పూడికతో కూడుకొని ఉన్నదని, రైతులకు సరైన సమయంలో నీరు అందించకపోతే పంట పండక రైతు ఇబ్బంది పడతాడు అనే ఉద్దేశంతోటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట కాలువలు అన్నిటిలోనూ పూడిక తీసి రైతులకు చివరి గింజ పండేంతవరకు నీటిని అందిస్తానని అన్నారు. పూడిక తీయడం ద్వారా నీరు సులభంగా రైతుకు అందుతుందని, ఆటంకాలు లేకుండా నీరు సాఫీగా వెళుతుందని, వర్షాలు సకాలంలో పడినా, పడకపోయినా పంట కాలువల ద్వారా వెళ్లే నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని,ఉపయో గించుకోవాలని అన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ డిఈ మరియన్న, కాంగ్రెస్ నాయకులు శివ వేణు,దొడ్డ శ్రీనివాసరావు,బాల సత్యనారాయణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కార్మిక వర్గ క్యూబా దేశాన్ని కాపాడుకుందాం.

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్.**

సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).

అమెరికా దేశ సామ్రాజ్య వాద దాడి నుండి కార్మికవర్గ శ్రేయస్సు కోసం పని చేస్తున్న క్యూబా దేశాన్ని కాపాడు కోవడం ప్రపంచ దేశాలలో గల కార్మిక వర్గానిదని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం



వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హమాలీ కార్మికులతో కలసి మల్లూరు క్యూబా సంఘీభావ నిధిని జోలె పట్టి సేకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లూరు మాట్లాడుతూ అమెరికా క్యూబా దేశాన్ని తనలో విలీనం చేసుకోవడానికి క్యూబా పై ఆంక్షలు విధించి ఇతర దేశాల ను%శీ%డి ఆహార,వాణిజ్య ఎగుమతులు జరగకుండా ఐకాస ద్వారా అడ్డుకునే కుట్ర చేస్తుందని అన్నారు.ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలను లేకుండా చేసే దానికి అమెరికా కుటిలయత్నాలు చేస్తుందని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరస అప్పారావు,సత్యనారాయణ,బజారు,సాయి,రామారావు,నాగరాజు లతో పాటు మరో 20 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికై నిరంతర సేవలందిస్తున్నాం

**సీనియర్ సిటిజన్లకు గుర్తింపు కార్డుల అందచేత.**

సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కొరకు నిరంతర సేవలు అందిస్తూ ప్రభుత్వ పరంగా రావలసిన బకాయిల కొరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వర్తిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్



అధ్యక్షుడు వనమారెడ్డి చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ అన్నారు.శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు జిల్లా సంక్షేమశాఖ గుర్తింపు కార్డులను 175 మందికి ఉచితంగా సంఘ పక్షాన అందచేసారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలను సకాలంలో చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ఉద్యోగ జేఏసికి ప్రభుత్వం హామీ ఇచ్చిన తేదీ ఆగష్టు15 వరకు వేచి చూసి ఆతరువాత ఉద్యమ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చెంచిరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు జిల్లా,మండల యూనిట్ నాయకులు ఏయస్.ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం,డి.కృష్ణయ్య, సాంబశివరెడ్డి,వి.వెంకటరత్నం,మల్లికార్జున రావు,జి.కృష్ణయ్య,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాల ప్రతీక... రక్షాబంధన్...!

**-అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ఆత్మీయ బంధ(న)ం!**
**-నేడే రాఖీ పౌర్ణమి**

ఇల్లందు, ఆగస్ట్ 8, ప్రజాజ్యోతి:

మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రక్షాబంధన్ సంప్రదాయబద్ధమైన మానవ విలువలను మరింత ఉట్టి పడేలా చేస్తుంది. ఉన్మాదత్వం విచక్షణ వంటి వెకిలి చేష్టలు పెట్రేగి మానవతా విలువలు మంట కల్పిస్తున్న ప్రస్తుత ఆధునిక యుగంలో రాఖీ పౌర్ణమి తన విశిష్టతను చాటి చెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతుంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం...



కేవలం అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ళకి రక్షాబంధన్ పరిమితం కాదు. స్నేహానికి కూడా ప్రతీకగా నిలుస్తుంది. విలువలతో కూడిన ప్రేమను ఆస్వాదించేవారు ఎవరైనా రాఖీ వేడుకల్లో సంబరంగా పాల్గొంటారు. ఆడపడుచులు తమ మెట్టింటి నుంచి పుట్టింటికి వచ్చి సోదరుల ముంజేతికి రక్షా కడతారు. అన్నా, చెల్లెళ్ళ మధ్య అనురాగానికి ప్రతీకగా కాకుండా సమాజంలో మానవ బంధాలను పెంచడంలోనూ రాఖీ పండుగ దోహదపడుతుందనే చెప్పొచ్చు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే రాఖీ పర్వదినాన్ని కులమతాలకు అతీతంగా మన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. శ్రావణమాసంలో వచ్చే పండుగ కాబట్టి ఇ శ్రావణ పౌర్ణమి అని మరి కొందరు, మరికొందరు రాఖీ పౌర్ణమి అని పిలుస్తారు. కేరళ, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాలలో అవని అని, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ లో కమ్మరి పూర్ణముగా రక్షాబంధన్ జరుపుకుంటారు. గోవా, కర్ణాటక, మహారాష్ట్రలలో ఈ పండుగ అనే కొత్త రుతువు ప్రారంభమైనట్లు అక్కడి ప్రజలు భావిస్తారు. రాఖీ పండుగ వెనుక ఎన్నో పురాణ కథలు ఉన్నాయి. ఇప్పుడు రాఖీలు అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు కట్టుకుంటున్నారు. కానీ తొలుత రాఖీని భార్య తన భర్తకు కట్టిందని పురాణాలు చెబుతున్నాయి. రాక్షసులు, దేవతలకు మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో రాక్షసుల పరాక్రమాన్ని చూసి వన రాజ్యాన్ని కోల్పోతామేమోనని దేవతల రాజు దేవేంద్రుడు భయాందోళనలకు గురై యుద్ధానికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయాడు. తన భర్త విజయం సాధించాలని భార్య సూచి దేవి ఇంద్రుడిని పూజించిన ఒక దారాన్ని చేతికి కడుతుంది. దీనితో ఇంద్రుడు విజయం సాధిస్తాడు. ఇలా రాఖీ పౌర్ణమి గురించి అనేక కథనాలున్నాయి.

మానవసంబంధాలను గాలికి వదిలేసిన ప్రస్తుత తరుణంలో మన దేశంతో పాటు బ్రిటన్, కెనడా, నేపాల్లో కూడా ఘనంగా జరుపుకుంటారు. రాఖీ పండగ వచ్చిందంటే ఇల్లంతా సందడిగా ఉంటుంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు ఘనంగా జరుపుకుంటారు. ప్రతి ఇంట్లో రాఖి పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆశిద్దాం...

## మా కుటుంబానికి ఏ హాని జరిగినా వారిదే బాధ్యత

కోదాడ టౌన్, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి): నాకు గాని నా కుటుంబానికి గాని ఏ హాని జరిగినా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులది బాధ్యత అని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల






సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులు నా వ్యాపార సంస్థలను, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించే విధంగా అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేస్తూ నన్ను పలు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వారికి ఉన్న సమస్య ఏమిటో పరిష్కరించుకోమని పలుమార్లు అవకాశాలు ఇచ్చినా వారు సమాధానమివ్వకపోగా, తమకు అన్యాయం జరిగిందంటూ ప్రచారాలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. వారు పరిష్కార దిశగా రాకపోవడంతో తాను వారి ఇద్దరినీ గురు, శుక్రవారాలలో బహిరంగ చర్చకు రావాలని పత్రికా ముఖంగా కోరానన్నారు. రెండు రోజులలో ఇరువురు బహిరంగ చర్చకు రాకపోవడం విచారకరం. దీంతో వారికి నా వల్ల ఎలాంటి నష్టము, ఇబ్బంది కలగకున్నప్పటికీ నన్ను సమాజంలో దెబ్బతీసేందుకే అసత్య ప్రచారాలు, కుట్రలు చేస్తున్నారని భావిస్తున్నానన్నారు. వారి ఆగడాలకు పరాకాష్ట నాపై, నా కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి, హత్యా ప్రయత్నం చేయడమన్నారు. వారిరువురూ బహిరంగ చర్చకు రానందున భవిష్యత్తులో నాపై అసత్య ప్రచారాలు, నిందారోపణలు చేయవద్దని, నా వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని, వారి వ్యవహార శైలి మార్చుకోవాలని కోరుతున్నానన్నారు. భవిష్యత్తులో నాకు గాని, నా కుటుంబానికి గాని ఎలాంటి ఇబ్బందులు, హాని జరిగినా వారిరూవూరు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు .


## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పిండడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు- తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటు-వంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు-ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ- డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు.ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు- తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిల్లనుంచి 2022.23లో సగటు-వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

## పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

మొదటిపేజీ తరువాయి..



వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

## హయత్ నగర్ పోలీసులకు రాఖీ కట్టిన సైరస్ ది రైసింగ్ స్కూల్ విద్యార్థులు

### ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్కూల్ విద్యార్థులను ఆశీర్వదించిన ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 08 (ప్రజా జ్యోతి): రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ ఎస్ ఎన్ ఆర్ కళా కన్వెన్షన్ ప్రక్కనగల సైరస్ ది రైజింగ్ స్కూల్ కు చెందిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న స్కూల్ విద్యార్థినీలు సైరస్ ది రైజింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి.సాయి లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు స్కూల్ సిబ్బందితో కలిసి చేరుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తో పాటుగా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, అడ్మిన్ ఎస్ఐ నరసింహ,ఎస్సైలు వెంకట్ రెడ్డి,లక్ష్మీనారాయణ,అరుణ్ కుమార్,రాజేష్, స్టేషన్ సిబ్బందికి స్కూల్ విద్యార్థినీలు రాఖీ కట్టి పోలీసుల ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి విద్యార్థిని విద్యాభ్యాసంలో ప్రతిభను కనబరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గొప్ప గొప్ప చదువులు చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బోధించిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఇక్కడకు వచ్చిన విద్యార్థినిలు భవిష్యత్తులో ఒక లాయర్, ఇంజనీర్,డాక్టర్, పోలీసు,లేదా రాజకీయ,సినీ రంగాల్లో రాణించే అవకాశం లేకపోలేదు అన్నారు.చిన్నారులు పోలీస్ స్టేషన్ కు విచ్చేసి తనతో పాటుగా తమ సిబ్బందికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందుకోవడం ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సైరస్ ది రైజింగ్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన విద్యార్థినీ విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పై ఒక మంచి అవగాహన కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సైరస్ ది రైజింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కట్టడి చేస్తున్నా.. గంజాయి గుబాళిస్తూనే వుంది!

- మిర్యాలగూడ లో అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు
- 16మంది నిందితుల నుండి 7.4 కిలోల గంజాయి పట్టివేత
- కారు, 3బైకులు, 10సెల్ ఫోన్లు స్వాదీనం

మిర్యాలగూడ, ఆగస్టు 08,(ప్రజాజ్యోతి): పోలీసులు పకడ్బందీ తనిఖీలు, నిఘాతో కట్టుదిట్టంగా కట్టడి చేస్తున్నప్పటికీ... మిర్యాలగూడలో గంజాయి వాసనలు గుభాళీలిస్తూనే ఉన్నాయి. మిర్యాలగూడ రెండవ పట్టణ స్టేషన్, రూరల్ పరిధిలో గురువారం రాత్రి అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని 16 మంది నిందితుల నుండి 7.4 కిలోల గంజాయి, ఒక హ్యుందాయ్ కారు, మూడు బైకులు 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కేస్ వివరాలను డీఎస్పీ కె రాజశేఖర్ రాజు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమా నాయక్, సింగాల కాటంరాజు, నరసరావుపేట జిల్లా కారంపొడి కి చెందిన మద్దూరి చంటి లు మాదకద్రవ్యాలకు అలవాటు పడి, జల్సాల కోసం గ్రూపుగా ఏర్పడి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన షేక్ రియాజ్, అహ్మద్ పురాకు చెందిన మహమ్మద్ హర్షద్ అయూబ్, మహమ్మద్ సలీం అక్తర్, సీతారాం పురం కు చెందిన మహమ్మద్ జూనైద్ అలీ, తాళ్లగడ్డకు



చెందిన షేక్ అఫ్రోచ్, కేశవపురానికి చెందిన కుర్ర సందీప్, సీతారాంపురం కు చెందిన ఎండి సోహెల్, ఎండి సమీర్, ఎస్.కె సమీర్, ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎండి నసీరుద్దీన్ బాబా, రామచంద్ర గూడెంకు చెందిన ఖానాపురం శరత్ లతో పరిచయం ఏర్పరచుకొని, గంజాయి సరఫరా చేస్తూన్నారు. ఈ క్రమంలో ఈనెల 7వ తారీఖున హనుమ, కాటంరాజు, చంటిలు కారు,బైకులు పై 7.4 కేజీల గంజాయిని తీసుకుని మిర్యాలగూడ చేరుకొని రెండు గ్రూపులుగా విడిపోయి మిర్యాలగూడ చెందిన నిందితులకు గంజాయి అందజేస్తుండగా, పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి నిందితులందరినీ అదుపులోకి తీసుకున్నారు. పట్టుపడ్డ నిందితుల్లో రియాజ్, హర్షద్ అయూబ్, జునైద్, అఫ్రోజ్ లపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సేవించినా, అక్రమ రవాణాకు పాల్పడ్డా ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన టూ టౌన్ సిఐ జెట్టి సోమనర్సయ్య, రూరల్ ఎస్ఐ ఎం లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్ఐ బి రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ఎస్. యాదగిరి రెడ్డి, కానిస్టేబుళ్లు సూర బాలకృష్ణ అక్బర్ బాషా లక్ష్మయ్య రాజశేఖర్ సమాజ్ వెంకన్న మహేష్ సైదులు నాగరాజు రాములు నాయక్ సైదా నాయక్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఎస్పి రాజశేఖర్ రాజు లు ప్రత్యేకంగా అభినందించారు.

## భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి



ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు- వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి. మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

మొదటిపేజీ తరువాయి..

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ- ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు- సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు- తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు- వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు.

## పిడుగుపాటుకు ఎత్తిపోతల పైపులైన్ దిమ్మెలు నేలమట్టం

మొదటిపేజీ తరువాయి..

జరిగేది. ఎత్తిపోతల పథకం నిర్మించిన మొదలు కొన్నేళ్లపాటు- ఉపయోగంలో ఉన్నా చాలాకాలం నుంచి మోటార్లు రిపేరు అయ్యాయనే నెపంతో నిరుపయోగంగా మారి శిథిలావ్యవస్థకు చేరింది. దీనిని మరమ్మతులు చేపట్టి, మళ్లీ ఉపయోగంలోకి తీసుకురావాలని రైతులు ఎంతో కాలం నుంచి కోరుతున్నారు. కృష్ణానది చెంతన ఉన్న సాగుకు నీరు అందక రైతులు మాజీ ఎంఎల్‌లకు, ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ఎత్తిపోతలపై రైతన్నలు ఆశలు వదులుకున్నారు.

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

మొదటిపేజీ తరువాయి..

నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ-సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా



వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ- అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967